Follow: @mahaadaily
21-12-2025
# మహా పత్రిక
ANN తెలుగు
ఆదివారం, హైదరాబాద్
సంపుటి- 22 సంచిక- 362 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సంక్రాంతి 2026
# సినిమా వార్
### ఈసారి మామూలుగా ఉండదు
చిరంజీవి, ప్రభాస్, రవితేజ, శర్వా సహా అనేక మంది స్టార్ మూవీస్

**మహా:** సంక్రాంతి అంటే సినిమా పండుగ అయిపోయింది. ప్రతీసారీ ఈ ఫెస్టివల్‌కు రెండు నుంచి మూడు సినిమాలు మాత్రమే బరిలో: నిలిచేవి. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా డజన్ దాకా క్రేజీ సినిమాలు పోటీపడుతున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారుతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజాసాబ్ కూడా ఉంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడితో కలిసి తన మార్కు ఫ్యామిలీ అంశాలతో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా చేసిన మూవీ మన శంకరవరప్రసాద్ గారు 2025 సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం మూవీతో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న అనిల్ రావిపూడి మరోసారి సంక్రాంతి బరిలోకి చిరుతో దిగుతున్నాడు.

మిగతా 2లో





## మోదీకి సహకరించని ప్రకృతి
### బెంగాల్‌లో ప్రతికూల వాతావరణం
### వెనక్కి తిరిగి వచ్చిన మోదీ హెలికాప్టర్

**మహా:** పశ్చిమ బెంగాల్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వెనక్కి మళ్లించారు. ఆయన నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రసంగించాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించకపోవడంతో హెలికాప్టర్ తాహెర్‌పూర్ హెలిప్యాడ్‌లో దిగలేక కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వచ్చింది. హెలికాప్టర్ హెలిప్యాడ్ వద్ద దిగడానికి అక్కడే కొద్దిసేపు చక్కర్లు కొట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో తిరిగి వచ్చిందని అధికారులు తెలిపారు. ఉత్తర భారతాన్ని పొగమంచు కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ప్రధాని మోదీ కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో తాహెర్‌పూర్‌కు బయలుదేరారు. అయితే పొగమంచు కారణంగా హెలిప్యాడ్‌పై ల్యాండింగ్ సాధ్యం కాలేదు. దాంతో పైలట్ ల్యాండింగ్‌కు కొద్దిసేపు ప్రయత్నించి విఫలమయ్యారు. నాడియా జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొనాల్సి ఉంది. రోడ్డు మార్గంలో వెళితే షెడ్యూల్‌కు అంతరాయం కలుగుతుందని భావించి, విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్ నుంచి ఆయన వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

**టాప్ న్యూస్**



### గాంధీ కుటుంబం అంటే మోదీకి భయం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్
- పీసీసీ ఆధ్వర్యంలో ఎంజీరోడ్ లో ధర్నా.. పాల్గొన్న మంత్రులు

02



### నేను ఫెయిల్ కాలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



## ఇతర మతాలను కించపరిస్తే
# కఠిన చర్యలు
- త్వరలోనే అసెంబ్లీలో చట్టం తీసుకువస్తాం
- క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి
- శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలు

**హైదరాబాద్, మహా :** ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా ఏసు ప్రభువు చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసు ప్రభువు జన్మించారన్న సీఎం కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ నెల కీలకమైందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ కూడా డిసెంబర్ నెలలోనే జన్మించినట్లు గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు మంత్రుల పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఎవరి మతాన్ని వాళ్లు ఆచరించుకుంటూనే ఇతర మతాలను గౌరవించే విధంగా ఈరోజు పరిపాలనను కొనసాగిస్తున్నాం. నాకు నచ్చిన మతాన్ని నేను ఆచరించవచ్చు.

మిగతా 2లో



## తెలంగాణపై చలి పంజా
- గజగజ వణుకుతున్న రాష్ట్రం
- కోహిర్‌లో 4.5 డిగ్రీల రికార్డు పతనం!


**హైదరాబాద్,మహా:** తెలంగాణలో చలిపులి తన ప్రతాపాన్ని చూపిస్తోంది. గత కొన్ని రోజులుగా నిలకడగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, రాష్ట్రమంతటా శీతల గాలులు వీస్తున్నాయి. ఉత్తరాది నుంచి వీస్తున్న పొడి గాలుల ప్రభావంతో కనిష్ట ఉష్ణోగ్రతలు ఊహించని విధంగా పడిపోయాయి. ముఖ్యంగా పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో ప్రజలు గడగడలాడుతున్నారు.

మిగతా 2లో

# అటు సభ..
# ఇటు సభ
## రేవంత్ వర్సెస్ కేసీఆర్
### 28న పాలమూరులో సభకు కేసీఆర్ ప్లాన్
### అసెంబ్లీలో చర్చకు రండి.. అని కాంగ్రెస్ పిలిచే ప్లాన్
### తెలంగాణలో హీట్ పాలిటిక్స్



**హైదరాబాద్, మహా:** తెలంగాణలో సవాళ్ళ సభలు మొదలుకానున్నాయి. గులాబీదళపతి కేసీఆర్ ఫామ్ హౌజ్ ను వీడి హైదరాబాద్ రాగా, ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. కృష్ణా జలాల్లో ఏపీ కుట్రలను నిరసిస్తూ పాలమూరులో సభ నిర్వహించాలని కేసీఆర్ యోచిస్తున్నారు. ఈనెల 28న పాలమూరు లో సభ నిర్వహించే యోచనలో బీఆర్ఎస్ ఉండగా, ఆదివారం నిర్వహించే సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. గత కొద్దిరోజులుగా నీటి అంశాలపై కుట్రలు జరుగుతున్నాయని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఇపుడు పాలమూరు, నల్లగొండలో సభలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై విమర్శల దాడికి రెడీ అవుతోంది. నీటి అంశంలో మొదటి నుండీ అప్రమత్తంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఎప్పటికపుడు కేంద్రంపై ఒత్తిడి తేవడంతో పాటు బనకచర్ల ప్రాజెక్టును రద్దు చేయించారు. ఇపుడు కృష్ణా జలాల్లో శాశ్వతంగా నష్ట జరిగే పనులు జరుగుతున్నాయంటూ భారీ సభల ద్వారా ఉద్యమం చేయాలని కేసీఆర్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే.. వీటికి కౌంటర్ గా అసెంబ్లీ నిర్వహించి కేసీఆర్ ను చర్చకు పిలిచే ప్లాన్ లో సీఎం రేవంత్ ఉన్నట్లు తెలుస్తోంది. సభకు రాకుండా కేసీఆర్ ముఖం చాటేస్తుండగా, అదే సభతో ఇరుకునపెట్టే వ్యూహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. సభా సమరం.. ఏ మలుపులు తిరుగుతుందో ఆదివారం స్పష్టత రానుంది.



మిగతా 2లో

## తెలంగాణ సాగులో
# నానో విప్లవం
### ప్రభుత్వ ఖజానాకు రూ. 5,000 కోట్ల పొదుపు!
'యూరియా యాప్'తో అన్నదాతకు సరికొత్త భరోసా!
ఫోన్ కొడితే ఇంటికే ఎరువులు.. డ్రోన్లతో ఆకాశం నుంచి సాగు అమృతం!
బస్తాల మోతకు కాలం చెల్లింది.. నానో బాటిళ్లతో రైతులకు రూ. 2,000 కోట్ల అదనపు లాభం
డిజిటల్ మ్యాపింగ్‌తో ఎరువుల దందాకు చెక్
పారదర్శక సాగులో దేశానికే ఆదర్శం తెలంగాణ!

02

## హమ్మయ్య.. రూపాయి
- ఒక్క రోజే 97 పైసలు జంప్
- ఏడేళ్లలో ఇదే అతిపెద్ద రికార్డు!
- రికార్డు పతనం నుంచి ఫీనిక్స్‌లా ఎగిసిన రూపాయి..



**ఢిల్లీ, మహా:** అంతర్జాతీయ విపణిలో అమెరికా ద్రవ్యం చలాయిస్తున్న ఆధిపత్యానికి భారత రూపాయి గట్టి సమాధానం చెప్పింది. గత కొద్ది కాలంగా నిరంతరంగా పడిపోతూ ఆందోళన కలిగించిన స్వదేశీ కరెన్సీ ఒక్కసారిగా పడగ విప్పి లేచింది. శుక్రవారం జరిగిన వ్యాపార లావాదేవీలలో ఏకంగా 97 పైసలు వృద్ధి చెందింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న సకాల నిర్ణయాల వల్ల రూపాయి విలువ గత పక్షం రోజులలో చూడని స్థాయికి చేరుకుంది. గురువారంతో పోల్చుకుంటే ఈ పెరుగుదల అత్యంత ఆశాజనకంగా ఉంది. 2025 మే మాసం తరువాత ఒకే రోజులో నమోదైన అతి పెద్ద వృద్ధిగా దీనిని పరిగణిస్తున్నారు.

మిగతా 2లో

## కొండగట్టుకు కొండంత అండ
# పవన్ కళ్యాణ్
### అంజన్న క్షేత్రానికి మహర్దశ
పవన్ కళ్యాణ్ చొరవతో టిటిడి నుంచి 35 కోట్ల 19 లక్షల మంజూరు
త్వరలో 96 గదులతో సత్రం నిర్మాణం
పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు చెబుతున్న భక్తులు
పవన్ ఆదేశాలతో.. రంగంలోకి టీటీడి అధికారులు
త్వరలో కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

02



## నాలుగురోజులు నందినగర్‌లోనే...
గులాబీపార్టీపై కేసీఆర్ ఫోకస్.. నేడు తెలంగాణభవన్ కు కేసీఆర్
ముఖ్యనేతలతో వరుస చర్చలకు నిర్ణయం.. ఇక పార్టీకి కొత్త దశ.. దిశ

వివరాలు 2లో



## హమ్మయ్య.. రూపాయి

(మొదటిపేజీ తరువాయి)

వారం మొదట్లో రూపాయి విలువ 91.08 వరకు క్షీణించి ఆందోళన కలిగించినా వారంతానికి వచ్చిన ఈ మార్పు దేశ ఆర్థిక పురోగతికి శుభసూచకంగా మారింది. రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించడానికి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పెద్ద మొత్తంలో అమెరికా ద్రవ్యాన్ని విక్రయించడం విశేషం. మధ్యాహ్న సమయానికి నిల్వలు పెరగడంతో రూపాయి ఒక్కసారిగా బలపడింది. దీని కారణంగా ఇతర దేశాల మారకపు ద్రవ్యాలతో పోటీ పడుతున్న వ్యాపారస్తులు తమ నిర్ణయాలను మార్చుకోవాల్సి వచ్చింది. ప్రపంచ దేశాల పరిస్థితులు కూడా రూపాయికి కొంత వరకు అనుకూలంగా మారాయి. విదేశీ సంస్థలు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం గతంలో ఇబ్బంది కలిగించినా ప్రస్తుత వాణిజ్య ఒప్పందాల వార్తలు మన ద్రవ్యానికి బలాన్ని ఇచ్చాయి. విదేశీ మారకపు నిల్వలు తగ్గుముఖం పట్టకుండా ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తలు ఇక్కడ కీలక పాత్ర పోషించాయి. దేశీయ అవసరాల కోసం ద్రవ్యాన్ని నిల్వ ఉంచడం వల్ల సామాన్యులపై భారం తగ్గే అవకాశం ఉంది. ముడి చమురు ధరలు స్థిరంగా ఉండటంతో పాటు ఇతర దేశాల వడ్డీ రేట్ల నిర్ణయాలు భవిష్యత్తులో మన రూపాయి గమనాన్ని నిర్ణయించనున్నాయి. ప్రస్తుతం ఉన్న సానుకూల వాతావరణం ఇలాగే కొనసాగితే రూపాయి విలువ మరింత మెరుగుపడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# తెలంగాణపై చలి పంజా

(మొదటిపేజీ తరువాయి)

సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ మండలం రాష్ట్రంలోనే అత్యంత శీతల ప్రాంతంగా నిలిచింది. ఇక్కడ ఉష్ణోగ్రత కేవలం 4.5 డిగ్రీలకు పడిపోవడం గమనార్హం. అలాగే కుమురం భీం జిల్లా సిర్పూర్‌లో 4.8 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా మైనబాద్‌లో 5.1 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో 5.8 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 5.9 డిగ్రీల వద్ద పాదరసం నిలిచిపోయింది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో రాత్రి 8 గంటల నుంచే కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు.

**నగర శివార్లలోనూ అదే వణుకు**

మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలో 6.3 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 7.4 డిగ్రీలు, మౌలాలిలో 7.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పటాన్‌చెరు పరిసరాల్లో 6.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్మేయడంతో విజిబిలిటీ తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**11 జిల్లాలకు 'యెల్లో అలర్ట్'**

రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో భారత వాతావరణ శాఖ రాష్ట్రంలోని 11 జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో రాబోయే 23 రోజుల పాటు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**జాగ్రత్తలు అవసరం**

తీవ్రమైన చలి గాలుల నేపథ్యంలో చిన్నపిల్లలు, వృద్ధులు మరియు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. తెల్లవారుజామున మరియు రాత్రి వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ఉన్ని దుస్తులు ధరించాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.

**అత్యల్పం:** కోహీర్ (4.5*C)

**హైదరాబాద్ అత్యల్పం:** వర్సిటీ ఏరియా (6.3*C)

**హెచ్చరిక:** రాబోయే 48 గంటల పాటు ఇదే తీవ్రత కొనసాగవచ్చు.

## ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు



(మొదటిపేజీ తరువాయి)

అదే సమయంలో ఇతర మతాలను గౌరవించే వాతావరణాన్ని ఈ రాష్ట్రంలో తీసుకువచ్చాం. మతపరమైన దాడులు ఎవరైనా చేయాలని ఆలోచన చేసినా, అనుకోని చెదురుమదురు సంఘటనలు జరిగినా ప్రభుత్వం వాటిని కఠినంగా అణిచివేసింది. అలాంటి వారి పట్ల మా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. త్వరలోనే అసెంబ్లీలో హేట్ రేట్ స్పీచ్‌పైనా చట్టం తీసుకువస్తాం. ఇతర మతాలను కించపరిచే విధంగా ఎవరైనా మాట్లాడితే చట్ట పరిధిలో వారిని శిక్షించేలా చేస్తాం. ఆ తరహాలోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని తీసుకువచ్చింది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో క్రిస్మస్ జరుపుకుంటున్నామంటే అందులో సోనియాగాంధీ పాత్ర, త్యాగం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇదే డిసెంబర్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు.

**క్రిస్మస్ వేడుకల కోసం రూ.33 కోట్ల నిధులు : మంత్రి అజారుద్దీన్**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని మతాలు, వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని మంత్రి అజారుద్దీన్ అన్నారు. క్రిస్మస్ వేడుకలను సీఎం ఘనంగా జరిపిస్తున్నారని తెలిపారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న మేలుకు ఎప్పుడూ అండగా ఉంటూ మద్దతూ ఇస్తామని అన్నారు. క్రిస్మస్ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.33 కోట్ల నిధులు కేటాయించినట్లు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ వెల్లడించారు. రూ.30 వేల చొప్పున రాష్ట్రంలోని 7 వేల చర్చిలకు నిధులు అందుతాయని తెలిపారు.



## నాలుగురోజులు నందినగర్‌లోనే...

**హైదరాబాద్, మహా:** కేసీఆర్ ఫామ్ హౌజ్ ను వీడి బంజారాహిల్స్ లోని నందినగర్ నివాసానికి శనివారమే చేరుకున్నారు. నాలుగురోజుల పాటు ఇక్కడే మకాం వేసి పార్టీకి సరికొత్త దశదిశ నిర్ణయించనున్నారు. ఆదివారం తెలంగాణభవన్‌లో నిర్వహించనున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్ ఛార్జిలు, రాష్ట్రకమిటీ సభ్యులు, మాజీ కార్పోరేషన్ ఛైర్మన్లు, మాజీ ఎమ్మెల్సీలతో ఆయన భేటీ అవుతున్నారు. ఈనెల 28న క్రిష్ణాజలాల దోపిడీ యత్నాలను నిరసిస్తూ పాలమూరులో సభ నిర్వహించాలని కేసీఆర్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన నేపథ్యంలో ఇక ప్రజల్లోనే ఉంటామని, వరుస కార్యక్రమాలు ఉండబోతున్నాయని కేసీఆర్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఇక నాలుగు రోజుల పాటు ముఖ్యనేతలతో కూడా కేసీఆర్ భేటీ కానున్నట్లు సమాచారం. కవిత ఎపిసోడ్, పంచాయతీ ఫలితాలు, బిజెపితో పొత్తు ప్రచారం వెరసి నేతలకు భవిష్యత్తుపై క్లారిటీ ఇచ్చేలా కార్యాచరణ ఉండనుంది.

## నేను ఫెయిల్ కాలేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


**హైదరాబాద్, మహా:** వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాను ఫెయిల్ కాలేదని కేటీఆర్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కు హనీమూన్ ముగిసిందని.. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని వెల్లడించారు. కేసీఆర్ బహిరంగ సభలపై ఆదివారం సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మీడియా అడిగిన ప్రశ్నకు కూడా కేటీఆర్ సమాధానమిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ అని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం స్థానాల్లో గెలిచినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నది నిజమైతే.. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పది మందితో రాజీనామా చేయించి ఉప ఎన్నికకు రావాలని సవాలు విసిరారు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి అర్థమైందని అన్నారు. రేవంత్ రెడ్డి దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రాకు వెళ్లిపోతున్నాయని అన్నారు.

## గాంధీ కుటుంబం అంటే మోదీకి భయం

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్

**పీసీసీ ఆధ్వర్యంలో ఎంజీరోడ్ లో ధర్నా .. పాల్గొన్న మంత్రులు**

**హైదరాబాద్, మహా:** గాంధీ కుటుంబాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా గాంధీ పేరు తొలగిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. శనివారం ఎంజీ రోడ్‌లో ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రసంగించారు. గాంధీ కుటుంబం పేరు పలికితే బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని విమర్శలు గుప్పించారు. గాడ్సే పూజించే వారు కాబట్టే గాంధీ పేరు తొలగిస్తున్నారని అన్నారు. గాంధీ పేరు పలికితే ప్రజల హృదయాల్లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కనపడతారన్నారు. దేశ ప్రజల గుండెల్లో గాంధీ పేరు చిరస్మరణీయమని అన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తో మాట్లాడి జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చారన్నారు. ప్రజలకి 100 రోజుల ఉపాధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకం తెచ్చారని, 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కోత పెడుతూ వస్తోందని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపు అప్రజాస్వామికం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్యే వెడమ బొజ్జ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అటు సభ.. ఇటు సభ

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈనెల 28న సభ ప్రకటిస్తే, అదే రోజు లేదా ముందురోజు నుండి మూడురోజుల పాటు అసెంబ్లీని నిర్వహించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈనెల 28, 29, 30 తేదీలలో అసెంబ్లీ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా ముఖ్యమంత్రి రేవంత్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ల నడుమ సభా వ్యూహాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి. సభను సభతోనే ఇరుకునపెట్టాలని సీఎం రేవంత్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌజ్ కే పరిమితమై.. అపుడపుడూ వచ్చి బురదజల్లిపోతానంటే ఊరుకోవడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత కొద్దిరోజులుగా పార్టీ తీరుపై, కేసీఆర్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్న నేతలు స్వయంగా కేసీఆర్ బయటకు వస్తుండడంతో ఆనందపడుతున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కు హనీమూన్ ముగిసిందని.. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని కేటీఆర్ శనివారం అన్నారు. కేసీఆర్ బహిరంగ సభలపై ఆదివారం సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటు రేవంత్, అటు కేసీఆర్ ఎత్తుగడలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.

## సంక్రాంతి 2026 సినిమా వార్

(మొదటిపేజీ తరువాయి)

దీంతో ఈ సినిమాపై ఫ్యామిలీ ఆడియన్స్‌లో అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక దీనికి రెండు రోజుల ముందు సంక్రాంతి సందడిని మొదలు పెడుతూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మూవీ ది రాజా సాద్`రాబోతోంది. ప్రభాస్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ చేస్తున్న కామెడీ హారర్ మూవీ ఇది. పీపుల్ మీడియా బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ అ్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మారుతికిది తొలి పాన్ ఇండియా స్టార్ మూవీ కావడంతో ఈందరి దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై పడింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. ఇక వీటితో పాటు మాస్ మహారాజా తొలి సారి తన పంథాకు పూర్తి భిన్నంగా చేస్తున్న ఫ్యామిలీ డ్రామా మూవీ భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాడబోతోంది. కిషోర్ తిరుమల కొంత విరామం తరువాత చేస్తున్న సినిమా ఇది. అషికా రంగనాథ్, డిపుల్ హయాతీ హీరోయిన్‌లు నటించిన ఈ మూవీపై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

వీరితో సంక్రాంతి బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు యంగ్ హీరోలు నవీన్ పొలిశెట్టి, శర్వానంద్ కూడా దిగుతున్నారు. నవీన్ పొలిశెట్టి దాదాపు రెండేళ్ల విరామం తరువాత చేసిన మూవీ అనగనగా ఒక రాజు మీనాక్షీ చౌదరి హీరోయిన్. కామెడీ ప్రధానంగా సాగే ఈ సినిమా జనవరి 14న రిలీజ్ కానుండగా, శర్వానంద్ నటిస్తున్న ఫ్యామిలీ డ్రామా నారీ నారీ నడుమ మురారీ కూడా ఇదే రోజున ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ తెలుగు సినిమాలతో పాటు దళపతి విజయ్ తమిళ డబ్బింగ్ మూవీ జననాయకుడు జనవరి 9నే బరిలోకి దిగుతోంది. సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు దిగుతున్నా ఈ రేసులో పైచేయి సాధించేది ఎవరనే చర్చ టాలీవుడ్‌లో మొదలైంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కామెడీ హారర్ థ్రిల్లర్ ది రాజా సాబ్`తో బరిలోకి దిగుతున్నా తన క్రేజ్‌కు తగ్గ స్థాయిలో మాత్రం సందడి చేయలేకపోతోంది. కానీ మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ గారు మాత్రం ఇప్పటికే ప్రేక్షకుల నుంచి అటెన్షన్‌ని గ్రాబ్ చేసి సంక్రాంతి సినిమాల రేస్‌లో ముందంజలో నిలచింది. మొదటి నుంచి ఓ కాన్సెప్ట్ ప్రకారం సినిమాని ప్రమోట్ చేస్తూ వస్తున్న అనిల్ రావిపూడి ఈ మూవీని తనదైన మార్కు పబ్లిసిటీలో సంక్రాంతి రేసులో ముందంజలో ఉండేలా చేయడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే స్పీడు తగ్గిన ది రాజా సాబ్`ని వెనక్కి నెట్టి సంక్రాంతి బరిలో బాక్సాఫీస్ వద్ద సిక్స్ కొట్టేది చిరంజీవే అని స్పష్టమవుతోంది.

## అసెంబ్లీ కార్యదర్శిగా తిరుపతి

**మండలి కార్యదర్శిగా నరసింహ చార్యులు**

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

**హైదరాబాద్, మహా :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం అసెంబ్లీ, శాసన మండలికి వేర్వేరు కార్యదర్శుల నియమించింది. శాసన సభ కార్యదర్శిగా ఆర్. తిరుపతి నియమితులవ్వగా.. శాసన మండలికి వీ.నరసింహాచార్య లు కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. ఎగువ, దిగువ సభలకు విడివిడిగా కార్యదర్శుల నియామకానికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్ర శాసన సభకు సెక్రటరీగా కొనసాగుతున్న డాక్టర్. వీ.నరసింహ చార్యులును మండలికి కార్యదర్శిగా నియమించింది. రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఆర్.తిరుపతి ఇకపై శాసన సభ కార్యదర్శిగా సేవలందిస్తారని ప్రభుత్వం తెలిపింది.

## సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై ఖర్గే, ప్రియాంక గాంధీ ప్రశంసలు

**ఢిల్లీ, మహా :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాగా పనిచేస్తున్నారని ఖర్గే, ప్రియాంక ఇద్దరూ మెచ్చుకున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వ పనితీరుపై కాంగ్రెస్ హైకమాండ్ పూర్తి సంతృప్తిగా ఉందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో రాజీనామా చేయించి ఉప ఎన్నికలు రావాలని పదే పదే బీఆర్ఎస్ అంటోంది.. ఒక వేళ రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తే.. గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని చెప్పారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అంతేగాకుండా.. ఉపాధి హామీ చట్టం మార్పునకు వ్యతిరేకంగా గ్రామాల నుంచి ఢిల్లీ వరకు ఉద్యమిస్తామని కీలక ప్రకటన చేశారు. బిల్లును వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేస్తామని అన్నారు. 'జాతి పిత'గా దేశమంతా గౌరవిస్తోన్న మహాత్మా గాంధీ పేరును తొలగించడం యావత్ దేశాన్ని కించపరచడమేనని చెప్పారు.

# తెలంగాణ సాగులో నానో విప్లవం

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగు విస్తీర్ణం కోటిన్నర ఎకరాలకు పైగా పెరగడంతో, ఎరువుల డిమాండ్ కూడా అదే స్థాయిలో పెరిగింది. ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో ఎరువుల దుకాణాల వద్ద కనిపించే తోపులాటలు, ఆధార్ కార్డుల కోసం గంటల తరబడి నిరీక్షణ రైతులకు శాపంగా మారేవి. అయితే, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రభుత్వం 'యూరియా బుకింగ్ యాప్' 'నానో యూరియా'ను విస్తృతంగా అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్ ఫోన్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవడం నుండి, డ్రోన్ల ద్వారా పిచికారీ చేసే వరకు సాగు మొత్తం హైటెక్ హంగులు అద్దుకుంది. ఇది కేవలం రైతుకు శ్రమ తగ్గించడమే కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక రంగాలకు ఊపిరి పోస్తోంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏటా సుమారు 20 నుండి 22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతున్నట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. అంటే రాష్ట్రంలోని రైతులు సుమారు 4.8 కోట్ల యూరియా బస్తాలను వినియోగిస్తున్నారు. ఒక సాధారణ యూరియా బస్తాపై కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ అక్షరాలా 2,200 రూపాయలకు పైగా ఉంది. రైతుకు కేవలం 266 రూపాయలకే బస్తా అందుతున్నప్పటికీ, ప్రభుత్వంపై ఏటా సుమారు 10,000 కోట్ల రూపాయల సబ్సిడీ భారం పడుతోంది.




అయితే, సంప్రదాయ యూరియా స్థానంలో నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ భారాన్ని సగానికి పైగా తగ్గించే అవకాశం ఏర్పడింది. నానో యూరియా బాటిళ్లకు భారీగా సబ్సిడీ అవసరం లేకపోవడం వల్ల, రాష్ట్రవ్యాప్తంగా ఈ సాంకేతికతను పూర్తిస్థాయిలో అమలు చేస్తే ప్రభుత్వ ఖజానాకు ఏటా 5,000 కోట్ల రూపాయలకు పైగా ఆదా అవుతుందని ఆర్థిక నిపుణుల విశ్లేషణలో తేలింది. రైతుల వ్యక్తిగత ఆదాయం విషయానికి వస్తే, నానో యూరియా వాడకం ఒక వరంగా మారింది. ఒక 45 కిలోల యూరియా బస్తాను తరలించడానికి, కూలీలతో పొలంలో చల్లించడానికి రైతుకు బస్తాకు సగటున 100 నుండి 150 రూపాయల వరకు అదనపు ఖర్చు అవుతుంది. అదే నానో యూరియా బాటిల్ అయితే రవాణా ఖర్చు సున్నా అవుతుంది. డ్రోన్ టెక్నాలజీని జోడించడం ద్వారా ఎకరానికి పిచికారీ ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతోంది. తెలంగాణవ్యాప్తంగా సాగవుతున్న కోటిన్నర ఎకరాల్లో నానో యూరియా వినియోగించడం వల్ల పెరిగే దిగుబడి (సుమారు 812 శాతం) తగ్గే పెట్టుబడి ఖర్చులను కలిపి లెక్కకడితే, రాష్ట్ర రైతులకు ఏటా అదనంగా 2,000 నుండి 2,500 కోట్ల రూపాయల నికర లాభం చేకూరనుంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. డిజిటల్ పంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రవేశపెట్టిన 'యూరియా బుకింగ్ యాప్' పారదర్శకతకు పెద్దపీట వేస్తోంది. పట్టాదారు పాస్ పుస్తకాలతో అనుసంధానమైన ఈ యాప్ ద్వారా, ఏ రైతుకు ఎంత భూమి ఉందో ఆ మేరకు మాత్రమే ఎరువులు సరఫరా అవుతాయి. దీనివల్ల దళారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు అమ్ముకునే దందాకు అడ్డుకట్ట పడింది. ఎకరానికి లోపు ఉన్న రైతులకు ఒక దఫాలో, ఐదు ఎకరాల లోపు వారికి రెండు దఫాలుగా ఎరువులు అందజేస్తున్నారు. ప్రతి 15 రోజుల గ్యాప్‌తో ఎరువులు పంపిణీ చేయడం వల్ల రైతులు అనవసరంగా స్టాక్ పెట్టుకునే అవసరం లేకుండా పోయింది. ఈ డిజిటల్ మ్యాపింగ్ వల్ల ఎరువుల దుర్వినియోగం తగ్గి, నిజమైన అర్హులైన రైతులకు సకాలంలో ఎరువులు అందుతున్నాయి. ఇక డ్రోన్ల వినియోగం తెలంగాణ సాగు రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తోంది. రాష్ట్రంలోని వివిధ మండల కేంద్రాల్లో ఇఫ్కో, ఇతర సహకార సంస్థల ఆధ్వర్యంలో డ్రోన్లను అందుబాటులోకి తెచ్చారు. గతంలో ఎకరం పొలంలో యూరియా చల్లడానికి పట్టే సమయం ఇప్పుడు కేవలం 10 నిమిషాలకు తగ్గిపోయింది. దీనివల్ల ఎరువు వృధా కాకుండా మొక్క ఆకులకు నేరుగా చేరి, తక్కువ సమయంలోనే అద్భుతమైన ఫలితాలను ఇస్తోంది. సంప్రదాయ యూరియా వల్ల భూమి సారం దెబ్బతినే ప్రమాదం ఉండేది, కానీ నానో టెక్నాలజీ వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతోంది. మొత్తానికి యాప్ ద్వారా బుకింగ్, డ్రోన్ ద్వారా పిచికారీ, నానో ద్వారా అధిక దిగుబడి.. ఈ మూడంచెల వ్యూహంతో తెలంగాణ వ్యవసాయం దేశానికే దిక్సూచిగా మారుతోంది.



## అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా :** అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ముఖ్యమంత్రి వెంట.. మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబనీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నేతలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్యులర్ సీఎం అని, అన్ని మతాలను సమానంగా చూస్తారని అన్నారు. ప్రతి సంవత్సరం రేవంత్ రెడ్డి అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పిస్తారని పేర్కొన్నారు.

# టీ20 ప్రపంచకప్ జట్టు ఖరారు

- కెప్టెన్ గా సూర్యకుమార్ యాదవ్
- జట్టులోకి ఇషాన్ కిషన్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్

**మహా:** 2026 టీ20 ప్రపంచకప్‌తో పాటు న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. ఈ ఎంపికలో కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు వరల్డ్ కప్ టీమ్ లో చోటు దక్కలేదు. అతడిని వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడమే కాకుండా, ఏకంగా జట్టు నుంచే తొలగించారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగనుండగా, ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌ను కొత్త వైస్ కెప్టెన్‌గా నియమించారు. వికెట్ కీపర్ జితేశ్ శర్మ స్థానంలో మంచి ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్‌కు సెలక్టర్లు అవకాశం కల్పించారు. అదేవిధంగా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లకు కూడా జట్టులో చోటు దక్కింది. ఈ జట్టు ఎంపికలో ఇటీవలి ప్రదర్శనలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గిల్ ఫామ్ కోల్పోవడం, మరోవైపు ఇషాన్ కిషన్ నిలకడగా రాణించడం వంటి అంశాలు ఈ మార్పులకు కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.

**భారత జట్టు:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, రింకూ సింగ్.

# నెట్టింట రారాజు

## కోట్లాది మంది ఫాలోయింగ్‌తో ప్రధాని రికార్డు!

**హైదరాబాద్, మహా:** ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిత్వం, పరిపాలనా దక్షత ఆయనను ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా నిలబెట్టాయి. అంతర్జాతీయ సర్వే సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిరంతరం నిర్వహిస్తున్న గ్లోబల్ లీడర్ అప్రూవల్ రేటింగ్స్‌లో ప్రధాని మోదీ వరుసగా అగ్రస్థానంలో కొనసాగుతుండటం విశేషం. అమెరికా అధ్యక్షుడు, బ్రిటన్ ప్రధాని వంటి అగ్రరాజ్యాల అధినేతల కంటే మోదీకి ఉన్న ప్రజాదరణ ఎంతో ఎక్కువగా ఉందని ఈ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దేశీయంగా ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, ప్రజల్లో ఆయన పట్ల ఉన్న విశ్వాసం ఇసుమంతైనా తగ్గకపోవడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సోషల్ మీడియా వేదికలైన ఎక్స్ (గతంలో ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్‌లలో మోదీ ఒక సెలబ్రిటీ కంటే మిన్నగా ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. ముఖ్యంగా 'ఎక్స్' వేదికపై 100 మిలియన్ల (10 కోట్లు) మార్కును దాటిన ఏకైక ప్రపంచ రాజకీయ నేతగా ఆయన చరిత్ర సృష్టించారు. కేవలం సమాచార మార్పిడికే కాకుండా, ప్రజలతో నేరుగా మమేకమవ్వడానికి ఆయన ఈ వేదికలను వాడుకుంటున్నారు. యూట్యూబ్ ఛానెల్‌లో కోట్లాది మంది సబ్‌స్క్రైబర్లు, ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక లైకులు పొందే ఫోటోలు ఆయన డిజిటల్ సామ్రాజ్యానికి నిదర్శనాలు. యువతను ఆకట్టుకోవడంలో మోదీ అనుసరిస్తున్న టెక్నాలజీ మంత్రం ఆయనకు సాటిలేని ఇమేజ్‌ను తెచ్చిపెట్టింది. మోదీ ప్రజాదరణ కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాలేదు. ఆయన నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేడియో ద్వారా మారుమూల గ్రామాలకూ చేరువైంది. ఒకవైపు అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, మరోవైపు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ ఆయన సామాన్య ప్రజలకు దగ్గరయ్యారు. ఎన్నికల సమయంలో ఆయన నిర్వహించే రోడ్ షోలు, బహిరంగ సభలు జనసంద్రంగా మారుతుండటం ఆయన పట్ల ఉన్న క్రేజ్‌కు నిదర్శనం. అభివృద్ధి మంత్రం, సంక్షేమ పథకాలు, దేశ భద్రత విషయంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో ఆయన స్థాయిని పెంచాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులు, ముఖ్యంగా ప్రవాస భారతీయులు మోదీని ఒక గ్లోబల్ ఐకాన్‌గా భావిస్తారు. విదేశీ పర్యటనల్లో ఆయనకు లభిస్తున్న ఘనస్వాగతం, ఆయా దేశాల పార్లమెంటుల్లో ఆయన ప్రసంగాలకు లభిస్తున్న స్పందన భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశాయి. సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేయడంలో ఆయన చూపుతున్న చొరవ, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు యువతలో ఆయన పట్ల ఆరాధనా భావాన్ని పెంచాయి. మొత్తానికి, ఆఫ్‌లైన్ వేదికలపై ఓట్ల వర్షం కురిపించినా, ఆన్‌లైన్ వేదికలపై ఫాలోవర్ల రికార్డులు తిరగరాసినా అది కేవలం మోదీకే సాధ్యమని ప్రస్తుత పరిణామాలు నిరూపిస్తున్నాయి.

# మున్సిపల్ ఆఫీస్ లో తనిఖీలు

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ కు చెందిన ఆరుగురు అధికారుల బృందం కార్యాలయంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, అకౌంట్ తదితర సెక్షన్ల ఫైళ్లను పరిశీలించారు. ఆయా శాఖల అధికారులు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇన్స్పెక్షన్ చేపట్టామని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి

- జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జయప్రదం చేయాలి
- ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలి
- కలెక్టర్లతో రవాణా శాఖా మంత్రి వీడియో కాన్ఫరెన్స్



**ఆదిలాబాద్, మహా :** రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్షనిర్వహించారు. వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబంలో వెలుగులు నింపినట్లే అన్నారు. కాబట్టి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, వాలంటీర్ ఆర్గనైజషన్ వారిని భాగస్వామ్యం చేసి జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ అఖిల్ మహాజన్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చౌరస్తాలో బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మాణ పనులు ప్రారంభం

### అడ్డుకున్న ఆటో యూనియన్ నాయకులు



**బెల్లంపల్లి,మహా:** బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ కాంటచౌరస్తాలో బయోమెట్రిక్ నిర్మాణ పనులను బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ శనివారం నాడు ప్రారంభించారు. గతంలో కాంట చౌరస్తాలోని ఆటోయూనియన్ కార్యాలయం స్థలంనకు సంబంధించి షెడ్డును ఏర్పాటుచేసిన స్థలంలో బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు జెసిబి యంత్రంతో కూల్చివేతలు ప్రారంభించగా బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్టా రాం కుమార్ ఆటో డ్రైవర్లతో అడ్డుకోవడంతో పోలీసులు అడ్డుకొని నిరసనలు చేపట్టరాదని చెప్పిన వినక పోవడంతో అతనిని వన్టౌన్ సిఐ శ్రీనివాసరావు అదుపులోకి తీసుకోవడం జరిగింది. జరిగింది. దీంతో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణం చేపట్టిన అక్రమ కట్టడాలను రోడ్డు విస్తరణ పనులలో భాగంగా తొలగించడం జరుగుతుందని ప్రజలకు ఉపయోగపడే టాయిలెట్ నిర్మాణ పనులు చేపట్టేందుకు నిర్ణయించామని ప్రజలందరూ సహకరించాలని సూచించారు.పోలీసులు అదుపులోకి తీసుకున్న ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు కట్టా రాంకుమార్ పోలీసులు విడిచి పెట్టాలంటూ నిరసనలు చేపట్టడంతో వన్టౌన్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులకు తమ సమస్యలు వివరించిపరిష్కారమయ్యే విధంగా చూసుకోవాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు చేపట్టరాదని హితవు పలికారు. ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడిని విడుదల చేస్తామంటూ హామీ ఇవ్వడంతో ఆటో డ్రైవర్ల ఆందోళనను విరమించారు.

# కాంగ్రెస్ అవినీతి విషవృక్షం

- ఏపీ తరహాలోనే కూకటివేళ్లతో పెకిలిస్తాం
- తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం
- అవినీతి కాంగ్రెస్ ను సాగరం పాలు చేసిన ఏపీకి హ్యాట్సాఫ్
- విశాఖలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**విశాఖపట్నం, మహా:** దశాబ్దాల పాటు దేశాన్ని పట్టి పీడించిన కాంగ్రెస్ పార్టీని ఒక అవినీతి విషవృక్షంగా అభివర్ణిస్తూ, ఆ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి సముద్రంలో కలిపేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజకీయ చైతన్యం దేశానికే ఆదర్శమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'అటల్, మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా శనివారం ఆయన విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా సాగరతీర నగరంలో బీజేపీ శ్రేణులు, స్థానిక నేతలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. విశాఖ వేదికగా జరిగిన సభలో బండి సంజయ్ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ విధానాలపై, ఆ పార్టీ అవినీతి చరిత్రపై నిప్పులు చెరిగారు. దేశానికి చీడపురుగులా మారిన కాంగ్రెస్ విషవృక్షాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పుడో గాలికొదిలేశారని, ఇప్పుడు అదే స్ఫూర్తితో తెలంగాణ గడ్డపై కూడా ఆ పార్టీని బొందపెట్టి, డబుల్ ఇంజిన్ సర్కార్ ను ఏర్పాటు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇక్కడి 'డబుల్ ఇంజిన్ సర్కార్' (కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం) అందిస్తున్న ఫలాలను చూసి తెలంగాణ ప్రజల్లోనూ స్పష్టమైన మార్పు మొదలైందని సంజయ్ పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం, విజన్ ఉన్న నాయకుడని, ఆయన దార్శనికత రాష్ట్రానికి రక్షాకవచమని కొనియాడారు. పొరుగున ఉన్న ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని చూశాక, తెలంగాణలోనూ బీజేపీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. గతంలో తాను, ప్రస్తుత ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కలిసి పార్టీ బలోపేతం కోసం ఢిల్లీలో చెప్పులు అరిగేలా తిరిగామని, ఆనాటి కష్టానికి నేడు ఫలితం దక్కుతోందని, త్వరలోనే తెలంగాణలోనూ కాషాయ జెండా రెపరెపలాడటం ఖాయమని, రాష్ట్రమంతటా వాజ్ పేయి విగ్రహాలను నెలకొల్పి సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో విలువలకు నిలువుటద్దంలా నిలిచిన మహానాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని బండి సంజయ్ స్మరించుకున్నారు. పదవుల కోసం పాకులాడకుండా, పదవికే వన్నెలద్దిన మహోన్నతుడు వాజ్ పేయి అని కొనియాడారు. ఒక డొక్కు స్కూటర్ పై దేశమంతా పర్యటించి, సామాన్యుడికి చేరువైన అటల్ జీ.. ఎన్నిసార్లు గెలిచామన్నది కాకుండా ఎందరి మనసులు గెలిచామన్నదే కొలమానంగా బతికారని గుర్తు చేశారు. ఆయన కలలు గన్న 'కాంగ్రెస్ ముక్త్ భారత్' (కాంగ్రెస్ రహిత భారత్) ఆశయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నారని తెలిపారు. వాజ్ పేయి వేసిన పునాదుల పైనే నేడు మోదీ దేశాన్ని ఆర్థికంగా ప్రపంచంలోనే 4వ శక్తివంతమైన దేశంగా నిలిపారని, ఇది బీజేపీ సుపరిపాలనకు నిదర్శనమని అన్నారు. ప్రత్యర్థి పార్టీల నాయకులు సైతం తలవంచి గౌరవించే వ్యక్తిత్వం వాజ్ పేయి సొంతమని, ఆయన ఒక వెలలేని భారత రత్నమని భావోద్వేగంతో ప్రసంగించారు.

**వైజాగ్ వాసులది సముద్రమంత మనసు**

విశాఖపట్నం నగరంపై, ఇక్కడి ప్రజల ఆప్యాయతపై బండి సంజయ్ తనదైన శైలిలో ప్రశంసల జల్లు కురిపించారు. వైజాగ్ నగర వాతావరణంలోనే ఒక మ్యాజిక్ ఉందని, ఇక్కడికి వస్తే ఎంతటి వారికైనా బీపీ, షుగర్ వంటి వ్యాధులు ఎగిరిపోతాయని చమత్కరించారు. ఇక్కడి సముద్రం ఎంత విశాలంగా ఉంటుందో.. విశాఖ వాసుల హృదయం కూడా అంతే విశాలమని అన్నారు. ఈ నగరం కేవలం ప్రకృతి అందాలకే కాదు, చారిత్రాత్మక పోరాటాలకు కూడా ప్రసిద్ధి అని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు సంకల్పం, ఇక్కడి ప్రజల పోరాట పటిమ తెలుగుజాతికి గర్వకారణమని పేర్కొన్నారు.

**బండికి ఘన స్వాగతం.. 'అల్లూరి'తో పోలిక**

విశాఖ పర్యటనలో భాగంగా బండి సంజయ్ కు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ నేతలు బండి సంజయ్ ను ఆకాశానికెత్తారు. బండి సంజయ్ సామాన్య నేత కాదని, తెలంగాణ రాజకీయాల్లో ఆయనొక సంచలనం అని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. తెలంగాణలో అలుపెరుగని పోరాటం చేస్తున్న బండి సంజయ్.. అచ్చం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును తలపిస్తున్నారని బీజేపీ నేత విష్ణువర్ధన్ రాజు కొనియాడారు. బండి సంజయ్ తమకు అత్యంత ఇష్టమైన ఫైర్ బ్రాండ్ నేత అని గంటా శ్రీనివాసరావు ప్రశంసించారు. పర్యటనలో భాగంగా సంజయ్.. వైజాగ్‌భీమిలీ రోడ్డులోని శ్రీ మొగదారమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కాషాయ కండువా కప్పుకున్న నటి ఆమని

## రామచందర్ రావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆమని.. గ్రామీణ తెలంగాణలో పెరుగుతున్న ఆదరణ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**హైదరాబాద్, మహా:** తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన సీనియర్ నటి ఆమని రాజకీయ రంగానికి శ్రీకారం చుట్టారు. శనివారం నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా పాల్గొని ఆమనిని అభినందించారు. ఆమెతో పాటు సినీ రంగానికి చెందిన ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు.




మోదీ విజన్ చూసి ఆకర్షితురాలినయ్యా..

పార్టీలో చేరిన అనంతరం ఆమని మీడియాతో మాట్లాడుతూ తన రాజకీయ ప్రవేశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, ఆయన దేశాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. "ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం భారతీయులమని గర్వంగా చెప్పుకోగలుగుతున్నామంటే అది మోదీ చలవే. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలనే బలమైన ఆకాంక్షతోనే ఈ నిర్ణయం తీసుకున్నాను. కేవలం రాజకీయాల కోసమే కాకుండా, సనాతన ధర్మ పరిరక్షణ కోసం మోదీ పడుతున్న తపన నన్ను పార్టీ వైపు నడిపించింది" అని ఆమె స్పష్టం చేశారు. మహిళా సాధికారత, సామాజిక అంశాలపై పార్టీ ఇచ్చే ఏ బాధ్యతనైనా చిత్తశుద్ధితో నెరవేరుస్తానని ఆమె వెల్లడించారు.

**గ్రామీణ తెలంగాణలో పెరుగుతున్న ఆదరణ: రామచందర్ రావు**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. ఆమని లాంటి సుప్రసిద్ధ నటులు పార్టీలోకి రావడం శుభపరిణామమని కొనియాడారు. జంబలకిడిపంబ, మిస్టర్ పెళ్ళాం వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ఆమని, ఇప్పుడు రాజకీయాల్లోనూ విజయవంతం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయని, ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులు భారీగా విజయం సాధించడమే అందుకు నిదర్శనమని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి సరైన ప్రత్యామ్నాయం బీజేపీనేనని ప్రజలు నమ్ముతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



ANN తెలుగు

మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్

21-12-2025



WWW.MAHAADAILY.COM





# ఆకాశమే హద్దు..
# విలాసమే ప్రాణం

## మేఘాల మధ్యన అపురూప ఆతిథ్యం

### ప్రపంచ శిఖరాగ్రాన విలాసాల స్వర్గం.. బుర్జ్ ఖలీఫా గర్భంలో అద్భుత లోకం

### బుర్జ్ ఖలీఫా 'అర్మానీ' హోటల్ అద్భుత దృశ్యకావ్యం!

**దుబాయ్,మహా:** ఎడారి నడిబొడ్డున ఆకాశమే సరిహద్దుగా నిలిచిన అద్భుతం బుర్జ్ ఖలీఫా. ఈ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కట్టడం గురించి వినని వారుండరు. కానీ, ఆ మహా శిఖరం గర్భంలో దాగి ఉన్న అసలైన విలాసం 'అర్మానీ హోటల్'. ప్రపంచ ప్రఖ్యాత ఫ్యాషన్ దిగ్గజం జార్జియో అర్మానీ తన అద్భుత సృజనాత్మకతకు ప్రాణం పోసి తీర్చిదిద్దిన ఈ హోటల్, పర్యాటకులకు కేవలం ఒక బస మాత్రమే కాదు, అదొక మరపురాని జీవితకాల అనుభూతి. 2010లో ప్రారంభమైన ఈ విలాసాల నిలయం నేటికీ ప్రపంచ పర్యాటక రంగంలో అత్యున్నత ప్రమాణాలకు మారుపేరుగా నిలుస్తోంది. హోటల్ ముఖద్వారం వద్దకే రాగానే 828 మీటర్ల ఎత్తున మేఘాలను తాకుతున్నట్లు కనిపించే బుర్జ్ ఖలీఫా మనల్ని సాదరంగా ఆహ్వానిస్తుంది.

లోపలికి అడుగుపెట్టగానే జార్జియో అర్మానీ ట్రేడ్‌మార్క్ స్టైల్ స్పష్టంగా కనిపిస్తుంది. ఎత్తైన పైకప్పులు, హుందాతనం ఉట్టిపడే లాబీ, ఎటు చూసినా ఇటాలియన్ శైలిలో అమర్చిన సోఫాలు పర్యాటకులను మరో లోకంలోకి తీసుకెళ్తాయి. ఇక్కడ ప్రతి వస్తువులోనూ ఒక కళాత్మకత దాగి ఉంటుంది. హోటల్‌లోని 5 నుంచి 8వ అంతస్తు వరకు, అలాగే 38, 39 అంతస్తుల్లో అతిథుల కోసం గదులను కేటాయించారు. మధ్యలోని 9 నుంచి 16 అంతస్తులను 'అర్మానీ రెసిడెన్స్'గా పిలుస్తారు. హోటల్‌లో బస చేసే అతిథుల కోసం ఏర్పాటు చేసిన 'ఫౌంటెన్ సూట్' గదుల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక్కడి బెడ్‌రూమ్ కిటికీలో నుంచి చూస్తే ప్రపంచ ప్రసిద్ధ దుబాయ్ ఫౌంటెన్ షో కళ్ళముందే సాక్షాత్కరిస్తుంది. గదిలోని ప్రతి వస్తువుపై, ఆఖరికి పెన్సిల్, పెన్ నుంచి బాటిల్ ఓపెనర్ వరకు ప్రతి దానిపై 'అర్మానీ' బ్రాండ్ ముద్ర ఉండటం విశేషం.

ఇక్కడి డైనింగ్ అనుభవం ఆహార ప్రియులకు ఒక పండుగలాంటిది. ముఖ్యంగా 'అమల్' అనే ఇండియన్ రెస్టారెంట్ భారతీయులకు ఎంతో ఇష్టమైన ప్రదేశం. దీని టెర్రస్ మీద కూర్చుని రాత్రి వేళ భోజనం చేస్తూ, మ్యూజిక్‌కు తగ్గట్టుగా నాట్యం చేసే ఫౌంటెన్ జలధారలను చూడటం పర్యాటకులకు మంత్రముగ్ధులను చేస్తుంది. చిక్కటి భారతీయ రుచులతో పాటు, ఇటాలియన్ బ్రాండ్ 'మర్విస్' వంటి ఉత్పత్తులు కూడా ఇక్కడ లభిస్తాయి. ఇక ఉదయం వేళ 'మెడిటరేనియో' రెస్టారెంట్‌లో ఏర్పాటు చేసే బ్రేక్‌ఫాస్ట్ బఫేలో అరబిక్, భారతీయ మరియు పాశ్చాత్య వంటకాలు కొలువుదీరుతాయి. చికెన్ టిక్కా నుంచి బిర్యానీ వరకు, రకరకాల డెజర్ట్‌ల నుంచి పండ్ల రసాల వరకు ప్రతిదీ అత్యంత నాణ్యతతో వడ్డిస్తారు.

విశ్రాంతి మరియు ఆరోగ్యం కోసం ఇక్కడ ఉన్న 'అర్మానీ స్పా' మరో ప్రత్యేక ఆకర్షణ. మూడవ అంతస్తులో ఉన్న ఈ స్పాలో జిమ్, సాగునా మరియు వి-ఆకారంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ పర్యాటకులకు గొప్ప ఉల్లాసాన్ని ఇస్తాయి. పూల్ లో పడుకుని పైకి చూస్తే బుర్జ్ ఖలీఫా అంచు వరకు స్పష్టంగా కనిపిస్తుంది. పక్కనే ఉన్న దుబాయ్ మాల్‌తో ఈ హోటల్ నేరుగా అనుసంధానించబడి ఉండటం వల్ల షాపింగ్ ప్రియులకు ఇది స్వర్గధామంలా అనిపిస్తుంది. ఒక రాత్రి బసకు సుమారు 5,200 దిర్హామ్స్ (భారత కరెన్సీలో దాదాపు 1.20 లక్షల రూపాయల పైచిలుకు) ఖర్చవుతున్నప్పటికీ, అచ్చమైన విలాసాన్ని, అపురూపమైన ఆతిథ్యాన్ని కోరుకునే వారికి అర్మానీ హోటల్ తప్పక సందర్శించాల్సిన గమ్యస్థానం.



ANN తెలుగు

# మహా పత్రిక

05

ఆదివారం, హైదరాబాద్ | 21-12-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

### పర్యావరణ పరిరక్షణలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

## సేవలు ప్రపంచానికి ఆదర్శం

- అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు జయంత్ చల్లా, సతీష్ రెడ్డి
- గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లీలా లక్ష్మా రెడ్డి
- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి




**ఆమనగల్లు, మహా:** పర్యావరణ పరిరక్షణలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సేవలు ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నాయని అమెరికా తెలుగు సంఘం (ఆటా) ప్రతినిధులు తెలిపారు. శనివారం కడ్తాల్ మండలం అన్మాస్పల్లి గ్రామపరిధిలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎర్త్ సెంటర్ ను సందర్శించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు చైర్మన్ లీలా లక్ష్మా రెడ్డి పర్యావరణం కోసం సంస్థ పనితీరు మరియు పర్యావరణ పరిరక్షణలో అమలు చేస్తున్న నూతన పద్దతులను ఆటా ప్రతినిధులకు తెలియజేసారు.15 సంవత్సరాలుగా కేంద్రంలో నిర్వహిస్తున్న విత్తనోత్పత్తి పద్ధతులు,సేంద్రియ ఎరువుల ఉత్పత్తిపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో గ్రామాల వారిగా ప్రజాప్రతినిధులు అందరూ ఏకం కావాలని, రాబోఏ రోజులలో ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే విధంగా ప్రణాళికలు రచించాలని కోరారు. ఆటా ప్రతినిధులు మరియు ఎర్త్ సెంటర్ నిర్వాహకులు సంయుక్తంగా కలిసి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయాలని,కలిసి పనిచేయాలనే అవగాహనకు రావడం సంతోషంగా ఉందని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫర్ రెవల్యూషన్ చైర్మన్ లీలా లక్ష్మా రెడ్డి,ప్రొఫెసర్ దిలీప్ రెడ్డి,ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా,ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రెడ్డి,ప్రతినిధులు రామకృష్ణ ఆల, కిశోర్ గూడూరు,నర్సింహ్మా రెడ్డి,కాశి కొత్త, నర్సి రెడ్డి,సాయి సూదిని తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ దేశ పాలన వ్యవస్థకు వెన్నుముకలు

- పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలండర్ తప్పని సరి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ నిర్వహిస్తోంది
- పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు ప్రాణం
- రిజర్వేషన్ లు సంఖ్యలకే కాదు వాస్తవిక ఫలితాలు ఇచ్చేలా చూడాలి




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు సరైన స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, దానికి కట్టుబడి వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల్లో జాప్యం వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని, అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత కమిషన్లపై ఉందన్నారు. వార్షిక క్యాలెండర్ అమలు చేయడం ద్వారా వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ నిర్వహిస్తోంది కమిషన్ చైర్మన్ , సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అభినదిస్తున్నాం అన్నారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని ఆయన అన్నారు. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకు ప్రతి దశ స్పష్టంగా, సందేహాలకు తావులేకుండా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి రియల్‌టైమ్ సమాచారం అందించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడమే కమిషన్ల ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని, ఇవి అభ్యర్థుల కలలను చిదిమేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీలను అడ్డుకునేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు అమలు చేయాలని, సిబ్బందికి నైతిక విలువలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. తప్పిదాలు చోటుచేసుకుంటే వేగంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలు కేవలం జ్ఞాన పరీక్షలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వం, నైతికత, నిర్ణయ సామర్థ్యాన్ని అంచనా వేసేలా ఉండాలని సూచించారు. పక్షపాతానికి తావులేకుండా, న్యాయంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలన్నారు. విభిన్న నేపథ్యాల నిపుణులతో ఇంటర్వ్యూ బోర్డులు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల అమలులో కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రిజర్వేషన్లు కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవికంగా ఫలితాలు ఇచ్చేలా చూడాలన్నారు. అర్హులైన అభ్యర్థులు అవకాశాలు పొందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు ఉండాలని సూచించారు. నియామక ప్రక్రియల్లో న్యాయపరమైన వివాదాలు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన నిబంధనలు, ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా లిటిగేషన్‌ను తగ్గించవచ్చని చెప్పారు. కోర్టుల తీర్పుల నుంచి పాఠాలు నేర్చుకొని వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్రతను సద్వినియోగం చేసుకొని సంస్కరణలకు నాయకత్వం వహించాలని సూచించారు. ఈ సదస్సు చర్చలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవ్వాలని కోరారు. విశ్వాసాన్ని పునర్నిర్మించి, ప్రతిభకు సమానత్వంతో అవకాశం కల్పిస్తూ, పబ్లిక్ సర్వీస్ కమిషన్లను నిజాయితీకి ప్రతీకగా నిలపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు మనం ఎంపిక చేసే అధికారులపై ఆధారపడి ఉందని, కాబట్టి నియామకాలు న్యాయంగా, పారదర్శకంగా జరగాలని ఆయన అన్నారు.

## శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలి

### జేఏసీ నాయకుల రిలే నిరాహార దీక్షి..




**రాజేంద్రనగర్, మహా ;** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల పునర్విభజనలో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాని వ్యతిరేకిస్తూ శంషాబాద్ లో అఖిలపక్ష నాయకులు ఉద్యమ బాట పట్టారు. శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అఖిలపక్ష నాయకులు శుక్రవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కోన్నమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆధ్వర్యంలో పలు పార్టీలు, కుల సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కొన్నమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక ప్రాంతాలు, ఐటీ హబ్‌లతో వేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ ప్రాంతాన్ని చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం అన్యాయమన్నారు. ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు నష్టం కలిగిస్తుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంపై ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబిస్తుంది. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు శంషాబాద్ జోన్ ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చార్మినార్ వద్దు, శంషాబాద్ జోన్ ముద్దు అంటు నినాదాలు చేశారు. శంషాబాద్ ప్రజలకు గ్రేటర్ కార్యాలయంలో తమ సమస్యలు చెప్పుకునే విధంగా కార్యాలయం అందుబాటులో ఉండాలన్నారు. గతంలో శంషాబాద్ ప్రజలు జిల్లాను కోల్పోయారు. కలెక్టరేట్ కార్యాలయాలని కోల్పోయారు. శంషాబాద్ ను ప్రత్యక జోన్ గా ప్రకటించేంతవరకు ఉద్యమం ఆగదు. ప్రభుత్వం కదిలే వరకు శంషాబాద్ జోన్ గెజిట్ ప్రకటించేవరకు ఉద్యమ పోరాటం ఆగదని జేఏసీ నాయకులు కోన్నమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి తెలిపారు. ప్రత్యేక జోన్ ఏర్పాటుని ప్రజా ఉద్యమంగా మలుస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శంషాబాద్ ప్రత్యేకతను కాపాడుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మోహన్ రావు,నిరటి మల్లేష్, కేవై ప్రణయ్, జిల్లా ఆనంద్, యాదగిరి, నర్రగిరి వెంకట్ రెడ్డి, మంచర్ల రమేష్, జయసింహా, మల్లేష్ ముదిరాజ్, , చేవెళ్ల ప్రసాద్, శామ్యూల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు చోట్ల నీటి సరఫరా బంద్

**వరంగల్ మహా;** వరంగల్ పరిధిలోని శివ నగర్ వాటర్ ట్యాంక్ డక్ట్ వద్ద ప్రధాన పైప్ లైన్ మార్చు పనులు కొనసాగుతున్న దృష్ట్యా నేడు (ఆదివారం)పలు డివిజన్ లలో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈ ఈ సంతోష్ బాబు నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ కారణంగా 34, 35, 36, 37, 38,39,41 డివిజన్ లతో పాటు శివనగర్, చింతల్, పుప్పాలగుట్ట, ఖిలా వరంగల్ తూర్పు, మధ్య కోట, విద్యానగర్, ఏకశిల నగర్, నాగేంద్ర నగర్, కాశీ కుంట, రుద్రమాంబ నగర్, మైసయ్య నగర్ ప్రాంతాల్లో ఆదివారం నీటి సరఫరా జరగదని ఆయా ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఈ ఈ కోరారు.

## పారదర్శకంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి: వంశీచంద్ రెడ్డి



**ఆమనగల్లు, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిడబ్ల్యూసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి సూచించారు. కడ్తాల మండల చరికొండ గ్రామ నూతన సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు రమేష్, మహేష్,సత్యం, యాదయ్య, హరిచంద్ర, రాఘవేంద్ర, మోతిలాల్, మహేష్ వంశీ చంద్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వంశీ చంద్ రెడ్డి వారందరినీ శాలువా, పూలమాలలతో సన్మానించారు. గ్రామస్తులు మీపై ఉంచిన విశ్వాసం ఎంతో గొప్పదన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టి, పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ అధ్యక్షులు యాట నర్సింహా,మాజీ ఎంపిటిసి అద్దాల రాములు, పార్టీ అధ్యక్షులు వెంకటయ్య

## ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, సతీమణితో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని సందర్శించారు



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం ముచ్చింతల్ శ్రీ రాంనగర్ లోని , చిన్న జీయర్ ఆశ్రయంలో ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ తమ సతీమణి తో కలిసి స్వామివారి మంగళాశాసనాలు ఆశీర్వచనాలు పొందారు. అనంతరం రామానుజాచార్యులు ఎవరు, వారి మహాత్మ్యం ఏమిటి అనే విషయాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని సందర్శించారు. స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ లో 216 అడుగుల భగవద్ రామానుజాచార్య మూర్తిని దర్శించుకొని, తదుపరి స్వర్ణ రామానుజాచార్య వారిని దర్శించుకుని అక్కడ వేదాశీర్వచనాలను స్వీకరించారు. 108 దివ్యదేశాలను దర్శించుకున్నారు. సాయంత్రం వేళలో ప్రదర్శితమయ్యే డైనమిక్ మ్యూజికల్ ఫౌంటైన్ షో , లేసర్ షో వీక్షించినారు.కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

### రోడ్డు వెడల్పులు అడ్డుకున్న వ్యాపారులు



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్డు విస్తరణ పనులను చేపట్టిన మున్సిపల్ శాఖ శనివారం నాడు రోడ్డు పనులను సైతం యధాతధంగా ప్రారంభించింది 60 ఫీట్ల రోడ్డులో విస్తరణ చేసేందుకు అధికారులు నిర్ణయించి కూల్చివతలు చేపట్టగా వ్యాపారులు అడ్డుకొని 40 ఫీట్లకు రోడ్డు విస్తరణ పనులను కుదించాలని అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో మున్సిపల్ కమిషనర్ కన్నీరు రమేష్ మాట్లాడుతూ 40 ఫీట్ల రోడ్డులో కుదించే అధికారం తమకు లేదని 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు రోడ్డు విస్తరణ పనులకు అడ్డుకోవడం చేపట్ట రాదని ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు సహకరించాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులను అడ్డుకునేందుకు చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతగా మారుతున్న తరుణంలో వన్టౌన్ సిఐ శ్రీనివాసరావు, తాండూర్ సీఐ దేవయ్యలు రంగప్రవేశం చేసి శాంతిభద్రతలకు విఘాతంకలగకుండా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నారు. నిరసన చేపట్టినవ్యాపారులకు పోలీసుల తోపాటు మున్సిపల్ కమిషనర్ నచ్చే చెప్పే ప్రయత్నం చేసి నిరసన కార్యక్రమాన్ని విరమించేలా చూడడం జరిగింది. శనివారం నాడు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా శిశు మందిర్ ప్రహరీ గోడను తొలగించడం జరిగింది. ప్రధాన రహదారి నుండి శిశు మందిర్ వైపుగా వెళుతున్న 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారులంతా సహకరించి స్వచ్ఛందంగా తమ వ్యాపార సముదాయాలను ఇంటి ప్రహరీ గోడలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా సూచించిగడువునుఇవ్వడంజరిగింది.నిరసనకారులు చేసేదేం లేక రోడ్డు విస్తరణ పనులను అడ్డుకోవడం విరమించారు.

## బీఆర్ఎస్ హయాంలోనే ఆమనగల్లు అభివృద్ధి



**ఆమనగల్లు, మహా:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి, ఆమనగల్లు అభివృద్ధి చెందిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.శనివారం బి ఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పత్యా నాయక్ ఆధ్వర్యంలో అమనగల్లు మున్సిపాలిటీలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై 15వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బస్తీ బస్తీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ఆమనగల్లు మున్సిపాలిటీ కి చేసింది ఏమీ లేదని ,ఆమనగల్లు పట్టణంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయంలో కోటి 25 లక్షల రూపాయలతో గ్రంథాలయం,రెండు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులతో జూనియర్ కాలేజీ భవనాన్ని నిర్మాణం , నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులతో ఇంటిగ్రేడ్ మార్కెట్ , డిగ్రీ కాలేజీ పాలిటెక్నిక్ కాలేజ్,17 కోట్ల 50 లక్షలు నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జూనియర్ కోర్టు ఏర్పాటు చేశామన్నారు.బిఆర్ఎస్ హయాంలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారాలు అందించానని జైపాల్ యాదవ్ గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక రకాల హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలులో నిర్లక్ష్యంగా వహించిందని విమర్శించారు. ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలకు బాకీ పడ్డ పథకాల వివరాలను కాంగ్రెస్ బాకీ రూపంలో ముద్రించి ప్రజలకు ఇంటింటికి పంచుతామన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఎందుకు మాకూ ఈ ఇబ్బందులు అని ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, ఎంగలి రఘు, గుత్తి బాలస్వామి, ఎనుముల రమేష్, వసుప్పుల సాయిలు, నాగిళ్ల జగన్ ,వద్దే వెంకటేష్, సైదులు గౌడ్, మహేష్ నేత, సర్పంచ్ లు శ్రీను నాయక్, రామచందర్ నాయక్, సత్యం, రమేష్, రమేష్ నాయక్, లండం. యాదయ్య, వరికుప్పల గణేష్,శివ కుమార్, శ్రీకాంత్, గణేష్ నాయక్, మల్లేష్, జంతుక. కిరణ్, సతీష్, గోపి, పరమేష్ గౌడ్, లలితమ్మ, శివలీల, భాస్కర్, నరేందర్, శ్రీను, భయ్యా. దేవేందర్, మహేష్, రాజు, చంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచి సంస్కృతి, సాంప్రదాయాలు అలవర్చుకోవాలి



### చుక్క అల్లాజీ గౌడ్

**ఆమనగల్లు, మహా :** విద్యార్థి దశ నుంచే సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్ అన్నారు. శనివారం అమనగల్లు మండల కేంద్రంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్ లో సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాలపై కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేసుకున్న దుస్తులు,నృత్యాలు,పెయిటింగ్,సంస్కృతి ప్రదర్శన అలరించాయి.ఈ సందర్భంగా అల్లాజీ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవడం చాలా ముఖ్యం అని,దీనివల్ల వారికి సాంస్కృతిక అవగాహన పెరిగి, దేశభక్తి, విభిన్న సంస్కృతుల పట్ల గౌరవం, సామాజిక బాధ్యత పెరుగుతాయన్నారు.; పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, పండుగలు, కళల ద్వారా ఈ లక్ష్యాలు నెరవేరుతాయనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అల్లాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్ సుదర్శన్ రెడ్డి, కరస్పాండెంట్ సుజాత, డైరక్టర్ సావిత్రి, ఉపాధ్యాయులు చెన్నయ్య, యాదయ్య, శ్రీశైలం, హైమవతి, శ్రీజన్య,మౌనిక, దీప్తి,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలు శరీర ఆరోగ్యానికి ఎంతో దోహదం..



- క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**మొయినాబాద్, మహా:** క్రీడాలు శరీర దారుఢ్యానికి ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని, ప్రజలు క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లోగల పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో ది అథ్లెటిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ది అథ్లెటిక్ సొసైటీ క్రీడా ప్రాంగణాన్ని" రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ మల్క కోమరయ్య, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఐపీఎస్ అధికారి మురళీకృష్ణలతో కలిసి రిబ్బన్ కట్ చేసి క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలు శరీర ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం దృఢంగా ఏర్పడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పల్లగోల్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల అశోక్ యాదవ్, బుర్రకాయల జంగయ్య, కూశంగల నందు, కట్టమీది నరసింహ, సంతోష్ గౌడ్, సదానందం గౌడ్, మాల రాజు, మాల ఎల్లేష్, కంజర్ల కృష్ణ, బైకని మల్లేష్ యాదవ్, పూడూరు ప్రవీణ్, కంజర్ల శేఖర్,కుశంగల నవీన్, షాబాద్ సునీల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### నూతన బిజెపి సర్పంచులను అభినందించారు: కేంద్రమంత్రికి కిషన్ రెడ్డి



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లు, రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నూతన సర్పంచులకు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచులపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. రాష్ట్రం లో బీజేపీ పార్టీ కి ఆదరణ పెరుగుతుందన్నారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,

## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి..

### మండల విద్యాధికారి మల్లయ్య



**మొయినాబాద్ మహా:** విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి మల్లయ్య పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఛాలెంజర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో కార్నివాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మొయినాబాద్ మండల విద్యాధికారి మల్లయ్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమలు అహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక, వివిధ రకాల క్రీడాలు తదితర రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఛాలెంజర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన కార్నివాల్ లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చాలెంజర్ ఇంటర్నేషనల్ పాఠశాల సహాయత ట్రస్ట్ సీఈవో సయ్యద్ అనీజుద్దీన్, ట్రెజరర్ మరియు ట్రస్టీ ఇఫ్థికారుద్దీన్ గౌరీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఇంచార్జి, రాష్ట్ర అధ్యక్షులకు ఎన్నికల నివేదిక అందజేత

**జిల్లా అధ్యక్షుడిని అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు**



**వరంగల్ మహా;** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో 317 గ్రామ పంచాయతీలకు గాను 212 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులు సహాయ సహకారాలతో పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల వివరాలను పూర్తిస్థాయి నివేదికను శనివారం హైదరాబాద్ లోని ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, విశ్వనాథం సచిన్ సావంత్, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ అందజేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన బిజెపి కార్యాలయాల ముట్టడి, చేపట్టిన ధర్నా యొక్క పూర్తి వివరాలను అలాగే ధర్నాలు జరిగిన పరిణామాలను ఇన్చార్జి లకు, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వివరించడం జరిగింది. అదేవిధంగా నేడు అన్ని మండలాల్లో జరగనున్న పనికి ఆహార పథకం లోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం పై నిరసిస్తూ చేపట్టబోయే కార్యక్రమాలను కూడా వివరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజల ముందుకు తీసుకు వెళ్తామని వారికి వివరించడం జరిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించిన వరంగల్ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అయూబ్ ధన్యవాదాలు తెలిపారు.

# కొండగట్టుకు కొండంత అండ పవన్ కళ్యాణ్

- పవన్ కళ్యాణ్ చొరవతో టిటిడి నుంచి 35 కోట్ల 19 లక్షల మంజూరు..
- త్వరలో 96 గదులతో సత్రం నిర్మాణం..
- హనుమాన్ దీక్ష పరులకు సౌకర్యార్థం పవన్ కళ్యాణ్ నిర్ణయం..
- ఆంజనేయస్వామి దేవస్థానానికి ఇక మహార్దశ..
- ప్రగతి పథంలో అంజన్న దేవాలయం..
- సీఎం రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్



అంజన్న క్షేత్రానికి ఇక మహర్దశ..

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు అంజన్న క్షేత్రానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొండంతా అండగా నిలిచారు. కొండగట్టు ఆంజనేయస్వామి పై అపార నమ్మకం. స్వామి ప్రియ భక్తుడు పవన్ కళ్యాణ్. స్వామి వారే ఆయనకు పునర్జన్మనీ ఇచ్చారని తరచూ చెబుతుంటారు పవన్ కళ్యాణ్. స్వామి భక్తుడిగా అంజన్న దేవాలయ అభివృద్ధిలో తన వంతుగా సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా హనుమాన్ దీక్ష పరులకు సౌకర్యంగా ఉండేందుకు 96 గదులతో సత్రం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించారు. పవన్ కళ్యాణ్ సిఫార్సు చొరవతో ఈ మేరకు టీటీడీ 35 కోట్ల 19 లక్షలవ్కేటాయిస్తూ ఆమోదం తెలిపింది. త్వరలోనే సత్రం నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రాష్ట్రంలో శనివారం ప్రకటించారు. గతంలో పవన్ కళ్యాణ్ ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన సమయంలో భక్తులు, ఆలయ అధికారులు హనుమాన్ దీక్షాపరుల మాల విరమణ కోసం మండపం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా హనుమాన్ దీక్ష స్వీకరించిన భక్తులు మాల విరమణ సమయంలో వేల సంఖ్యలో వస్తుంటారు. కొండగట్టులో మాల విరమించి తిరుపతిలోని వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి పెద్ద సంఖ్యలో వెళుతుంటారని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. హనుమాన్ భక్తుల విరమణ కోసం 2000 మందికి సరిపడే మండపం సత్రం నిర్మించాలని విన్నవించారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు పవన్ కళ్యాణ్. ఆ తర్వాత వెళ్లి అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిటి చైర్మన్ అధికారులు పాలకవర్గ సభ్యులతోనూ ప్రత్యేకంగా చర్చించారు. పవన్ కళ్యాణ్ విజ్ఞప్తికి స్పందించి టీడీపీ చైర్మన్ పాలకవర్గ సభ్యులు టీటీడీ ఈవో అధికారులు కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదులతో సత్రం నిర్మించేందుకు 35 కోట్ల 19 లక్షలు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రాష్ట్రంలో జరిగిన అమరజీవి జల ధార ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో వెల్లడించారు. కొండగట్టు అంజన్న స్వామి ఆలయంలో సత్రం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిటిడిచైర్మన్ బి.ఆర్ నాయుడు పాలకవర్గ సభ్యులు అధికారులకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సుమారు వందల ఏండ్ల చరిత్ర కలిగిన అంజన్న క్షేత్రం ఇక మహర్దశ పట్టనుంది. టీటీడీ నుంచి 35 కోట్ల 19 లక్షలు కేటాయించడంతో అంజన్న క్షేత్రం అభివృద్ధి చెందే అవకాశముంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అంజన్న క్షేత్రాన్ని అన్ని హంగులతో అత్యుత్తమ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. కొండగట్టు క్షేత్రాన్ని అభివృద్ధి చేసే దిశగా నడుం బిగించింది. జగిత్యాల జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిపై తరచూ ముఖ్యమంత్రితో చర్చిస్తున్నారు. పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించేందుకు వారు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా పేరుగాంచింది. ఇక్కడికి ప్రతి శనివారం మంగళవారం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుంటారు. ఈ ఆలయం కొండపై ఉండడం వల్ల సుందరమైన రమణీయ ప్రకృతి దృశ్యాలు సోయగాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతుంది. ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను ఎంతో ఆకట్టుకుంటుంది. ఇక్కడి ఆంజనేయస్వామి భక్తుల కోరికలను తీర్చే వీరాంజనేయుడుగా ప్రసిద్ధిగాంచారు. ఇంతటి మహాద్భుతం గల ఆలయ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాగ స్వాములు కావడం విశేషమని చెప్పవచ్చు. ఆంజనేయస్వామి వారికి ప్రీతి పాత్రమైన శనివారం రోజునే పవన్ కళ్యాణ్ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయిస్తూ ఆమోదం తెలిపిందని ప్రకటించడం కరీంనగర్ జిల్లా ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. కొండగట్టులో హనుమాన్ భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో మాల విరమించి తర్వాత తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనాన్ని మనస్ఫూర్తిగా చేసుకోవాలని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ప్రాంతాలు ముఖ్యం కాదని హైందవ ధర్మం రక్షనే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతానని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ సిఫార్సు వల్ల కొండగట్టుకు 35 కోట్ల పంతొమ్మిది లక్షల నిధులు మంజూరు కావడంపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### త్వరలో కొండగట్టుకు...

త్వరలో కొండగట్టు క్షేత్రాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించనున్నారు. టిడిపి సత్రం నిర్మాణానికి నిధులు కేటాయించడంతో ఆ పనులకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు శనివారం కొండగట్టుకు వచ్చి స్థల పరిశీలన చేశారు. నూతన నిర్మాణ పనుల శంకుస్థాపనకు త్వరలో పవన్ కళ్యాణ్ కొండగట్టు వస్తారని తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన అధికారులు చెబుతున్నారు.

# బదిలీల కథనంపై పోలీస్ అధికారుల్లో చర్చ

**వరంగల్, మహా ;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్ హన్మకొండ నగరాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారుల కుర్చీలు కదలనున్నాయా? అనే కథనం పై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారుల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. నిఘా వర్గాల నివేదిక ప్రకారం పోలీస్ కమిషనర్వ రంగల్ సబ్ డివిజన్ లోని ఆ మూడు స్టేషన్ల పోలీస్ అధికారులను విడతల వారీగా బదిలీలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో ఓ పోలీస్ అధికారి ప్రమోషన్ లో ఉన్నాడని తెలిసింది. ఎటువంటి మరక అంతకముందే ప్రమోషన్ లో వెళ్లిపోవాలని అధికారి చూస్తున్నాడు. ఇప్పటికే ఓ ఇన్స్పెక్టర్ మట్టేవాడ పోలీస్ ఠాణా కు సంబంధించిన పోస్టింగ్ కు స్థానిక ప్రజా ప్రతినిధి పైరవీ లెటర్ తో పోలీస్ కమిషనర్ ను కలిసినట్టు సమాచారం. నగర నడి మధ్యలో ఉన్న మరో స్టేషన్ కు ఆ స్థానిక ప్రజాప్రతినిధి గత కొన్ని నెలల క్రితం ఓ ఇన్స్పెక్టర్ కు లెటర్ ఇవ్వగా కమిషనరేట్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ గతంలో పైరవీ తో సస్పెండ్ నుంచి తప్పించుకుని, కాంప్లికేటెడ్ పోలీస్ అధికారులకు నగరంలో పోస్టింగ్ ఇవ్వడానికి సీపి ఏ మాత్రం సుముఖత చూపడం లేదని తెలుస్తోంది. వివాదాలకు కేరాఫ్ అయిన ఓ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఓ పోలీస్ అధికారి ఆరు నెలలకే ఈ పోస్టింగ్ వద్దని కమిషనరేట్లో ఏ విభాగం లో నైనా పోస్టింగ్ ఇచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నానని అనడం గమనార్హం. ఇదే స్టేషన్లో పలు వివాదాల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ ఇన్స్పెక్టర్ పై ఉన్నతాధికారులు నిఘావర్గాల నుంచి నివేదిక కోరినట్లు తెలిసింది. ఇక హనుమకొండ నగరం లో ఉన్న ఆ రెండు పోలీస్ స్టేషన్ల లు సెటిల్మెంట్లకు అడ్డాగా, ప్రతి కేసుకు ఓ రేటు నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో వీటి పై కథనాలు కూడా వచ్చాయని ఈ స్టేషన్ ఆఫీసర్లు భూ సెటిల్మెంట్ లను ప్రోత్సహిస్తున్నారనే వాదనలు సిబ్బంది మధ్య గుసగుసలుగా వినిపిస్తున్నాయి. గతంలోనూ ఈ అధికారుల తీరుపై సీపి అసంతృప్తితో ఉన్నారని తీరు మార్చుకోవాలని సిపి చెప్పినట్టు సమాచారం. ఏది ఏమైనప్పటికీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులకు స్థానచలనం తప్పదని శాఖాపరమైన క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాకులాడే అధికారులను ఉపేక్షించేది లేదని కమిషనరేట్ వర్గాలు చెబుతున్నాయి. నిఘా వర్గాల నివేదికల ప్రకారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి అతి త్వరలో అధికారికంగా బదిలీల ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంటుందని సమాచారం.

# క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష




- క్రిస్మస్ పండగను వైభవంగా నిర్వహించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** రాబోయే క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో క్రిస్మస్ సంబరాల ఏర్పాట్లపై అధికారులు, పాస్టర్ల తో జరిగిన సమావేశంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి కలెక్టర్ పాల్గొని సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజక వర్గానికి 2 లక్షలు ఖర్చు తో మూడు నియోజక వర్గాల వారిగా వరంగల్ నర్సంపేట, వర్ధన్నపేట తహసీల్దార్లకు ఏర్పాట్లు పురమాయించారు. ఈ పండుగ ఏర్పాట్లను అధికార యంత్రాంగం జిడబ్ల్యూఎంసి కమిషనర్, డిపిఓ, ఎలక్ట్రిసిటీ, పోలీస్ తదితర శాఖల అధికారులకు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుటకు తగు ఏర్పాట్లు చేయాలని, గత క్రిస్మస్ పండగలో ఏదేని అవాంతరాలను పునరావృతం కాకుండా చూడాలని జిల్లా మైనారిటీ అధికారిని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పండగ వాతావరణం శాంతియుతంగా, ఆనందంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత మండలాల తాసిల్దార్లు, దీన్ దయాల్ పాస్టర్, వినయ్ పాస్టర్, దావీద్ కొండ, ప్రభాకర్, ఎమ్మెస్ రాజు మాడ కుమార్ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమం కొసం న్యాయ సేవా శిబిరం

**శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్**






**వరంగల్, మహా;** వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో గల ఆర్డీఓ కార్యాలయంలో శనివారం వృద్ధుల సంక్షేమం కొరకు ఏర్పాటుచేసిన న్యాయ సేవల శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యా మూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ మన సామాజిక, చట్టపరమైన బాధ్యత అని తెలిపారు. ఈ ఉచిత న్యాయ సేవా శిబిరం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన ఇంట్లో ఉన్న వృద్ధులకు మనం ఇచ్చే భరోసా. వృద్ధులలో ఆత్మగౌరవం తగ్గకూడదని, నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వల్ల చాలామంది వృద్ధులు ఒంటరితనాన్ని, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2007లో "తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం" తీసుకువచ్చిందని తెలిపారు. వృద్ధులు పోషణ పొందే హక్కు, ఆస్తి రక్షణ, తక్షణ పరిష్కారం మొదలగు హక్కులు కలిగి ఉన్నారని వివరించారు.ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా ఈ న్యాయ సేవా శిబిరమును సంప్రదించి, ఉచిత న్యాయ సలహాలు పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వారికి అవసరమైన న్యాయ సహాయం సకాలంలో అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, ఆర్.డి.ఓ. టి.సుమ, డి.ఏ.ఓ.ఫణి కుమార్, న్యాయవాది యస్.కుమార్, పారా లీగల్ వాలంటీర్ ఆలేటి.డార్కస్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాలకు
# పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ మహా;** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లను గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జనవరి 9 నుండి 18వ తేదీ వరకు జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యాలు మెరుగ్గా ఉండాలన్నారు. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ బస్సుల పార్కింగ్ కు తగిన స్థలంలో ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు వీలైనన్ని బస్సు సర్వీసులను కల్పించాలన్నారు. జాతర కు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డి ఎం హెచ్ వోను ఆదేశించారు. తాత్కాలిక టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. జాతర నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, అందుకు తగిన సిబ్బందిని కేటాయించాలని ఎంపీడీవోకు సూచించారు. అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని అన్నారు. రోడ్లకు ఇరువైపున ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని, ఇబ్బందికరంగా ఉన్న చోట్ల రహదారులకు ఇరువైపులా మొరం పోయించాలన్నారు. జాతరలో అక్రమ మద్యం నియంత్రణకు ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. హనుమకొండ ఆర్టీఓ రాథోడ్ రమేష్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్టీసీ డిఎం అర్పిత, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు డుమ్మాపై
# ప్రభుత్వం సీరియస్

- కరీంనగర్ జిల్లాలో గైర్హాజరైన 713 మందికి షోకాజ్ నోటీసులు..
- క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలుపాలని అదనపు కలెక్టర్ ఆదేశం..

**మహా:** ఎన్నికల విధులు కేటాయించినా వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ప్రభుత్వం సీరియస్ అయింది. ప్రభుత్వ ఉత్తర్వులను పెడచెవిన పెట్టడంపై షోకాజ్ నోటీసులు అందించింది. 713 మంది ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నోటీసులు జారీ చేశారు. ఏకంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ సంచలనం సృష్టించింది. మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల విధులు కేటాయించారు వారందరికీ. అధికారుల అనుమతి తీసుకోకుండా చెప్పా పెట్టకుండా విధులకు గైర్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామ పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారి అశ్విని తానాజీ వాకడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో జరిగిన ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ ఆఫీసర్లుగా విధులు కేటాయించినా సంబంధిత ఉద్యోగులు విధులకు హాజరు కాలేదు. తద్వారా ఎన్నికల నిర్వహణలో కొంత అసౌకర్యం ఏర్పడిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు సిసిఏ నియమాల ప్రకారం సదరు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోరాదో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వారంతా ఎలా వివరణ ఇస్తారు తర్వాత ఏం జరగబోతుంది కొద్దిరోజులైతే షోకాజ్ నోటీసులపై స్పష్టత వస్తుంది.

## నూతనంగా గ్రామాలకు ఎన్నికైన సర్పంచులకు
# ఉపసర్పంచ్ వార్డు మెంబర్లకు ఘన సన్మానం

ప్రతి గ్రామానికి 25 నుండి 30 ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి కృషి చేస్తా
భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ మహా:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిల్య ఫంక్షన్ హాల్ లో శనివారం గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులను వైస్ సర్పంచులను వార్డు మెంబర్లకు భారీ నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గెలిచిన సర్పంచులను వైస్ సర్పంచులను వార్డు నెంబర్లను మీరందరూ బాధ్యతాయుతంగా కర్తవ్యాలను నిర్వహించాలని గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు.తెలంగాణ గవర్నమెంట్ తరపున రావలసిన అన్ని నిధులను వచ్చే విధంగా మీకు అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామపంచాయతీకి 25 నుండి 30 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరి చేయిస్తానని అర్హులైన అర్హత కలిగిన వారికి ఇండ్లు లేని వారి వివరాలతో లిస్టు ఇస్తే ఇండ్లు శాంక్షన్ చేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మఠంపల్లి మేళ్లచెరువు పాలకీడు నేరేడుచర్ల చింతలపాలెం గరిడేపల్లి మండలాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వైస్ చైర్మన్లు వార్డు మెంబర్లు మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శాలిని సందీప్ పుట్టినరోజు సందర్భంగా జిప్సీ అనాధాశ్రమంలో
# పిల్లలకు టిఫిన్ భోజనాలు ఏర్పాటు

**హుజూర్ నగర్, మహా:** హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ జిప్సీ ఆర్ఫన్ పిల్లల వసతి గృహంలోని పిల్లలకు శనివారం ఓరుగంటి శాలిని సందీప్ పుట్టినరోజు సందర్భంగా హుజూర్ నగర్ మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు ఆర్థిక సహాయ సహకారముతో ఉదయం టిఫిన్ మరియు రాత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో హోమ్ వార్డెన్ ధన్ పాల్ ,చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**ప్రజల సౌకర్యార్థం పునర్నిర్మిస్తున్నాం**

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్, మహా ;** ప్రజల సౌకర్యం కోసం పలు అభివృద్ధి పనులను పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు.శనివారం తూర్పు నియోజకవర్గం లోని 19,21 డివిజన్ లలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ వరంగల్ (తూర్పు)నియోజకవర్గ పరిధిలోని 19 వ డివిజన్ లో రూ.46.50 లక్షల వ్యయం తో సి సి రోడ్లు డ్రైన్ పనులకు అలాగే, 21వ డివిజన్ లలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్లు డ్రైన్ పనులకు శంకుస్థాపనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తాను గతం లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రోడ్లు నిర్మించడం జరిగిందని, తాను మళ్ళీ ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత దెబ్బతిన్న ఆ సి సి రోడ్ ల పైనే నూతనంగా రోడ్లు వేయడం జరుగుతున్నదని, పాత డ్రైన్ లను పునరుద్ధరించే క్రమంలో భాగంగా పునర్నిర్మాణం చేయడం జరుగుతున్నదని అన్నారు. నేడు రూ.91 లక్షల 50 వేల తో నియోజక వర్గ పరిధి లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం వరంగల్ రాంకీ వద్ద తెలంగాణ హౌసింగ్ బోర్డ్ ద్వారా నిర్మించిన గృహ నిర్మాణ సముదాయ భవనాలను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పుర్ఖాన్, ఓని స్వర్ణ లత భాస్కర్, వస్కుల బాబు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా ఈ ఈ సంతోష్ బాబు, తహసిల్దార్ శ్రీకాంత్, డి ఈ సతీష్, కంటెస్టెంట్ కార్పొరేటర్ సయ్యద్ వసీం, డివిజన్ అధ్యక్షులు కురిమల్ల సంపత్ కుమార్, ఎండి మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం

**పాల్గొన్న వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు**




**హన్మకొండ, మహా ;** హన్మకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ సెయింట్ పీటర్స్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన 2025 ముగింపు కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. విద్యార్థుల అపూర్వ స్వాగతాల మధ్య కార్యక్రమం ప్రారంభించి విజ్ఞాన వేత్త సీవి రామన్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. తొలుత విద్యార్థులు వినీత్నా రీతిలో నిర్వహించిన డాన్స్ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ లతో పాటు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ గిరిరాజు, ఎంఈవోలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైల్ పెట్టుబడులకు క్యూ..

## వచ్చే మూడేళ్లలో 3.5 బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్స్

పొద్దున లేస్తే ఆన్‌లైన్‌లో ఒక్కసారైనా క్లిక్‌మనిపించాల్సిందే. షాపింగ్, ఫుడ్, లైఫ్‌స్టైల్.. ప్రతీది ఈ-కామర్స్‌లో కొనేందుకే నేటి యువత మొగ్గు చూపిస్తోంది. అయితే ఈ-కామర్స్ ఎంత పెరుగుతున్నా.. నేటికీ షాపింగ్ మాల్స్‌కు ఆదరణ మాత్రం అస్సలు తగ్గడం లేదు. పాశ్చాత్య దేశాల్లో రిటైల్ స్థలం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే.. మన దేశంలో మాత్రం జోరు కొనసాగిస్తోంది. ఇండియాలో మాల్స్ కేవలం షాపింగ్ కేంద్రాలే కాదు వినోదం, ఆహారం వంటి సామాజిక అవసరాలను కూడా తీర్చే కేంద్రాలుగా మారాయి. దీంతో మన దేశంలో ఏటేటా రిటైల్ స్పేస్‌కు ఆదరణ పెరుగుతోంది. ఇండియాలో రిటైల్ రంగం వృద్ధిని సాధిస్తుంటే.. అమెరికాలో పతనం అవుతున్నాయి.

మన దేశంలో 600 కంటే ఎక్కువ ఆపరేషనల్ మాల్స్ ఉన్నాయి. అయితే ఇందులో వంద కంటే తక్కువ మాల్స్ మాత్రమే గ్లోబల్ ఫండ్స్‌ను ఆకర్షించే సంస్థాగత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. ఈ కొరతే ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు దేశీయ మాల్స్‌లో పెట్టుబడులకు ప్రధాన కారణం. అధిక రాబడి, యువ వినియోగదారుల డిమాండ్, సంస్థాగత పెట్టుబడిదారుల్లో విశ్వాసం కారణంగా భారత రిటైల్ రంగంలో జోరు పెరిగింది. పరిమిత స్థాయిలో వ్యవస్థీకృత రిటైల్ మార్కెట్, సరళమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) విధానాలు, విదేశీ బ్రాండ్లు, పెట్టుబడిదారులు రిటైల్‌లో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారు. వచ్చే మూడేళ్లలో దేశీయ రిటైల్ రంగం 3.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తోందని అనరాక్ గ్రూప్ రీసెర్చ్ నివేదిక అంచనా వేసింది.

### పాశ్చాత్య దేశాల్లో పతనం..

పాశ్చాత్య దేశాలలో మాల్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కొత్త మాల్స్ స్టోర్లలో 78 శాతం పెరుగుదల ఉన్నప్పటికీ.. 2020 నుంచి నికర మాల్ స్టోర్ మూసివేతలు పెరుగుతున్నాయి. అమెరికాలో రికార్డ్ స్థాయిలో 1,200 మాల్స్ మూతపడ్డాయి. ఉన్న మాల్స్‌లో దాదాపు 40 శాతం ఖాళీలు ఉన్నాయి. అదే మన దేశంలో 2021 నుంచి ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల మధ్యకాలంలో 88కు పైగా విదేశీ బ్రాండ్లు భారత రిటైల్ మార్కెట్‌లోకి ప్రవేశించాయి. గ్రేడ్-ఏ మాల్స్ కోసం మరిన్ని అన్వేషణలో ఉన్నాయి. దాదాపు పూర్తి ఆక్యుపెన్సీలో ఉన్న గ్రేడ్-ఏ మాల్స్‌లో 95-100 శాతం లీజులు పూర్తయ్యాయి. కీలక జోన్‌లో రిటైల్ స్థలం కోసం దుకాణదారులు ఎదురుచూస్తున్నారు.



### ఫిజికల్ స్టోర్లు..

**మన దేశంలో రిటైల్ స్టోర్లు 'ఫిజికల్'గా మారుతున్నాయి. ఆఫ్‌లైన్ స్టోర్లు కస్టమర్లకు అనుభూతిని, విశ్వాసాన్ని పెంచే కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు డిమాండ్‌ను పెంచుతున్నాయి. మన దేశంలో ప్రముఖ డైరెక్ట్ టు కన్జ్యూమర్(డీ టూ సీ) బ్రాండ్లు ఆన్‌లైన్ కంటే ఆఫ్‌లైన్ విక్రయాలను అధికంగా చేస్తుండటమే ఇందుకు ఉదాహరణ. అయితే మన దేశంలో ఈ-కామర్స్ వాటా 8 శాతంగా ఉంది. అదే చైనా, అమెరికాలో 20 శాతం కంటే అధికం.**

### తలసరి రిటైల్ స్పేస్..

మన దేశంలో తలసరి రిటైల్ స్టాక్ ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. భారత తలసరి రిటైల్ స్టాక్ ప్రథమ శ్రేణి నగరాల్లో కేవలం 4-6 చదరపు అడుగులుగా ఉంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 2-3 చ.అ.లుగా ఉంది. ఇక, గ్రేడ్-ఏ మాల్స్‌లో తలసరి స్థలం కేవలం 0.6 చ.అ.గా ఉంది. అదే అమెరికాలో సగటు తలసరి రిటైల్ స్థలం 23 చ.అ., చైనాలో 6 చ.అ.లుగా ఉన్నాయి.

### రిటైల్‌లో రాబడి..

యువ జనాభా, పెరుగుతున్న ఆదాయాలు, వేగవంతమైన పట్టణ విస్తరణ కారణంగా భారతదేశం 2030 నాటికి 6 ట్రిలియన్ డాలర్ల వినియోగ స్థాయిని చేరుకునే దిశగా పయనిస్తోంది. దేశంలో గ్రేడ్-ఏ రిటైల్ ప్రాపర్టీలు ఏటా 14-18 శాతం రాబడి అందిస్తాయి. అదే పాశ్చాత్య దేశాలలో ఈ రాబడి దాదాపు రెట్టింపు స్థాయిలో ఉంటుంది. మన దేశంలో నాణ్యమైన రిటైల్ స్థలం కొరతే డిమాండ్‌కు ప్రధాన కారణం. మన దేశంలో రోజుకు మాల్స్ ఫుట్‌ఫాల్స్ సగటున 20 వేలకంటే ఎక్కువగా ఉంటాయి. వీకెండ్‌లో అయితే 40 వేల కంటే అధికంగా ఉంటాయి. ఫుడ్ అండ్ బేవరేజెస్, ఎంటర్‌టైన్‌మెంట్ స్పేస్‌లలో ఫుట్ ఫాల్స్ 30-35 శాతం వాటాలను కలిగి ఉంటాయి.

# గూగుల్ వారి డిస్కో.. వెయిట్ లిస్ట్!




గూగుల్, ఓపెన్‌ఏఐ, పెర్ప్లెక్సిటీలాంటి టెక్ దిగ్గజాలు ఈ సంవత్సరం ఏఐ-ఆధారిత బ్రౌజర్‌లకు శ్రీకారం చుట్టాయి. తాజా విషయం ఏమిటంటే.. గూగుల్‌లోని క్రోమ్ బృందం 'డిస్కో' పేరుతో కొత్త జెమిని 3-ఆధారిత బ్రౌజర్‌ను ఆవిష్కరించింది. ఇంటర్నెట్‌ను బ్రౌజ్ చేయడానికి అనుమతించే సంప్రదాయ బ్రౌజర్‌ల మాదిరిగా కాకుండా, గూగుల్ 'డిస్కో' జెన్ ట్యాబ్స్‌ను (Gentabs) ఉపయోగిస్తుంది. ప్రశ్న లేదా ప్రాంప్ట్‌లను ఇన్‌పుట్‌గా తీసుకుంటుంది. వీటికి సంబంధించిన ట్యాబ్‌లను ఓపెన్ చేస్తుంది. అంతేకాదు మనం సెర్చ్ చేస్తున్నదానికి సంబంధించి కస్టమ్ యాప్ క్రియేట్ చేస్తుంది. ఉదాహరణకు... మనం 'డిస్కో'ను ట్రావెల్ టిప్స్ అడిగితే ఆటోమేటిక్‌గా ప్లానర్ యాప్‌ను క్రియేట్ చేస్తుంది. గూగుల్ క్రోమ్‌లాగే బ్రౌజింగ్, ట్యాబ్‌లను ఓపెన్ చేయడం, ఎక్స్‌టెన్షన్స్, పేజీలను నావిగేట్ చేయడంలో 'డిస్కో' ఉపయోగపడుతుంది. ఈ కొత్త బ్రౌజర్‌తో యూజర్‌లు ఎలాంటి కోడ్‌ను రాయాల్సిన అవసరం ఉండదు. మనకు కావాల్సిన వాటిని సింపుల్‌గా వివరిస్తే సరిపోతుంది. ఈ ఏఐ-జనరేటెడ్ వెబ్ యాప్‌తో టెక్స్ ప్రాంప్ట్‌ల ద్వారా లేఅవుట్స్, విజువల్, ఫీచర్స్‌కు సంబంధించి మార్పు చేర్పులు చేయవచ్చు. ప్రతి ఏఐ-జనరేటెడ్ కంటెంట్ ఒరిజినల్ వెబ్ సోర్స్‌తో లింకై ఉంటుంది. మీల్స్ ప్లాన్, ట్రావెల్ ప్లాన్, పిల్లలకు గ్రహాల గురించి పరిచయం చేయడానికి విద్యార్థులకు కూడా బాగా ఉపయోగపడుతుంది డిస్కో. ఒక నిర్దిష్టమైన అంశం గురించి తెలుసుకోవాలనుకుంటే, ఆ అంశానికి సంబంధించి జెన్ ట్యాబ్ ఒక యాప్‌ను క్రియేట్ చేస్తుంది. సమాచారాన్ని విజువలైజ్ చేసి కాన్సెప్ట్ సులభంగా అర్థమయ్యేలా చేస్తుంది. 'డిస్కో ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ప్రతీది సరిగ్గా పనిచేయకపోవచ్చు. ఇది తక్కువ మంది టెస్టర్‌లకు మాత్రమే అందుబాటులో ఉన్నందున దీనిని యాక్సెస్ చేయడానికి మీరు వెయిట్ లిస్ట్‌లో చేరాల్సి ఉంటుంది' అని గూగుల్ ప్రకటించింది.


## ఆర్థిక పరిస్థితులపై
# ఆర్బీఐ చర్చ




**హైదరాబాద్:** దేశ, విదేశీ ఆర్థిక పరిస్థితులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కేంద్ర బోర్డు చర్చించింది. శుక్రవారం ఇక్కడ ఆర్బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 620వ సమావేశం జరిగింది. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఈ మీటింగ్ నడిచింది. ఈ సందర్భంగా ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న ఆర్థిక విపత్కర పరిస్థితులు, సవాళ్లపై చర్చ చేపట్టారు. అలాగే కొన్ని సెంట్రల్ ఆఫీస్ విభాగాల కార్యకలాపాలు, గత ఆర్థిక సంవత్సరానికి (202425)గాను దేశీయ బ్యాంకింగ్ ప్రగతి, తీరుతెన్నుల డ్రాఫ్ట్ రిపోర్టును సమీక్షించారు. కాగా, బ్యాంకుల కోసం రిస్క్ ఆధారిత డిపాజిట్ ఇన్సూరెన్స్ విధివిధానాలను బోర్డు ఆమోదించినట్టు ఆర్బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశానికి ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్లు టీ రవి శంకర్, స్వామినాథన్ జే, పూనమ్ గుప్తా, శిరీష్ చంద్ర ముర్ము హాజరయ్యారు. సెంట్రల్ బోర్డు డైరెక్టర్లుగా ఉన్న ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల, సతీష్ కే మరాటే, రేవతి అయ్యర్, పంకజ్ రమణ్‌భాయ్ పటేల్, రవీంద్ర హెచ్ ధోలాకియాలు హాజరయ్యారు.

# తాజ్‌జీవీకే నుంచి ఐహెచ్‌సీఎల్ ఎగ్జిట్

**న్యూఢిల్లీ:** తాజ్ జీవీకే హోటళ్ల నుంచి ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ వైదొలిగింది. కంపెనీలో తనకున్న 25.52 శాతం వాటాను జీవీకేభూపాల్ ఫ్యామిలీకి విక్రయించింది. దీంతో ఐహెచ్‌సీఎల్ జాయింట్ వెంచర్ నుంచి వైదొలిగినట్టు అయింది. ఈ జాయింట్ వెంచర్ నుంచి ఐహెచ్‌సీఎల్ ఎగ్జిట్ కావడంతో జీవీకేభూపాల్ ఫ్యామిటీ 74.99 శాతం వాటాలో ప్రమోటర్లుగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణభూపాల్ మాట్లాడుతూ..రెండు దశాబ్దాల పాటు ఇరు సంస్థలు కలిసి ఆతిథ్య రంగంలో సుస్థిరమైన స్థానం సాధించినట్లు, దేశవ్యాప్తంగా 1,500 గదులతో ఏడు హోటళ్లను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్తు వ్యాపార విస్తరణలో భాగంగా బెంగళూరులో నెలకొల్పుతున్న తాజ్ వచ్చే ఏడాది అందుబాటులోకి రానున్నట్టు చెప్పారు. వచ్చే ఐదేండ్లలో 4 వేలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు.





# దేశం-విదేశం
## NATIONAL-INTERNATIONAL





# బొగ్గు కుంభకోణం
## వాట్సాప్‌తో స్కెచ్ వేశారిలా..

**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు రూ. 540 కోట్ల మేర జరిగిన భారీ బొగ్గు కుంభకోణం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ దోపిడీ వెనుక ఉన్న సిండికేట్ సభ్యులు అత్యంత తెలివిగా డిజిటల్ నెట్‌వర్క్‌ను వాడుకున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. 'బిగ్ బాస్', 'జుగ్ను', 'టవర్' వంటి వింత పేర్లతో వాట్సాప్ గ్రూపులు సృష్టించి, అధికారుల కళ్లు గప్పి వసూళ్లకు పాల్పడ్డారు. డబ్బు అందినట్లు సూచించడానికి 'గిరా' లేదా 'ఇన్' వంటి కోడ్‌వర్డ్స్‌ను వాడటం ఈ సిండికేట్ పక్కా ప్లానింగ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ కుంభకోణంలో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారుల పాత్రపై విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బాగెల్ డిప్యూటీ సెక్రటరీ సౌమ్య చౌరాసియా ఈ నెట్‌వర్క్‌లో కీలక సూత్రధారిగా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆమె ప్రైవేట్ కార్యదర్శి జయచంద్ కోస్లే ద్వారా ఫైళ్లు కదలడంతో పాటు, నగదు వసూళ్లు జరిగినట్లు 1,000 పేజీల ఛార్జిషీట్‌లో అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) పేరు వాడుకుంటూ అధికార యంత్రాంగాన్ని ఈ సిండికేట్ శాసించిన తీరు చర్చనీయాంశంగా మారింది.

వసూళ్ల కోసం ఈ సిండికేట్ ఒక ప్రత్యేకమైన 'డబుల్ లెవీ' వ్యవస్థను రూపొందించింది. 'ఎన్‌డీటీవీ' పేర్కొన్న కథనం ప్రకారం బొగ్గు రవాణా చేసే వ్యాపారుల నుండి టన్నుకు రూ. 100 చొప్పున వీరంగా అక్రమంగా వసూలు చేసేవారు. ఇందుకోసం ఆన్‌లైన్ పర్మిట్ వ్యవస్థను కాదని, ఆఫ్‌లైన్ పర్మిట్‌లను ప్రవేశపెట్టి వ్యాపారులను బెదిరించినట్లు దర్యాప్తులో తేలింది. వసూలు చేసిన కోట్లాది రూపాయలను సిండికేట్ సభ్యులు పంచుకోవడమే కాకుండా, పెద్ద ఎత్తున స్థిరాస్తులు కొనుగోలు చేయడానికి మళ్లించారు. ప్రస్తుతం ఈ కేసులో ఈడీ (ఈడీ), ఏసీబీ (ఏసీబీ)ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నాయి. ఇప్పటివరకు సుమారు రూ. 222 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేయగా, రాను సాహు, సమీర్ విష్ణోయ్ తదితర ఐఏఎస్ అధికారులతో పాటు 15 మందిని అరెస్ట్ చేశారు.

## టీవీ డిబేట్‌లో రామ్‌దేవ్ బాబాను
# ఎత్తి కుదేశాడు




ఢిల్లీ: యోగా గురువు బాబా రామ్‌దేవ్ లైవ్ డిబేట్‌లో సహనాన్ని కోల్పోయారు. రామ్‌దేవ్ తోటి ప్యానలిస్ట్‌పై పిడిగుద్దులు కురిపించారు. అమర్ ఉజాలా లైవ్ డిబేట్ సందర్భంగా గందరగోళం జరిగింది. ఇది కాస్తా ముదిరి శారీరక ఘర్షణగా మారిపోయింది. రామ్‌దేవ్ తోటి ప్యానలిస్ట్‌పై దాడికి దిగారు. అవతలి వ్యక్తి దానిని ప్రతిఘటించి రామ్‌దేవ్‌ను స్టూడియో ఫ్లోర్‌పై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. హర్యానాలో ఇది ఫ్యామస్ అంటూ కొన్ని వ్యాయామాలు చేశారు రామ్‌దేవ్. ఆ తరువాత ఛాలెంజ్ అంటూ తోటి ప్యానలిస్ట్‌పై లంఘించారు. ఇలా కొద్ది క్షణాలు సాగిన తరువాత ఇది జోక్‌గానే.. దీన్ని అంత సీరియస్‌గా తీసుకోవద్దు. అతనికి శక్తిలేదు ఒప్పుకున్నాడు... అతనికోసం చప్పట్లు అంటూ అక్కడున్నవారిని ఉత్సాహపరచడంతో ఈ వివాదం సద్దు మణిగినట్టు అయింది. కాగా టెలివిజన్ చర్చల సమయంలో ఇలాంటి వింత ప్రవర్తనలతో రామ్‌దేవ్ ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు.

దీనిపై నెటిజన్లు విభిన్నంగా కమెంట్ చేశారు. ఈ సంఘటనపై విమర్శలు గుప్పించారు నెటిజన్లు. వార్తా వేదికలు "కుస్తీ వేదికలు"గా మారాయని అనేక మంది వినియోగదారులు వ్యాఖ్యానించగా, ఛానెల్స్ చర్చల పేరుతో, "TRPల కోసం వివాదాలు సృష్టిస్తున్నాయని మరికొందరు ఆరోపించారు.

# ఇమ్రాన్ దంపతులకు 17 ఏళ్ల జైలు



**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలకు న్యాయస్థానం మరోసారి భారీ షాక్ ఇచ్చింది. తోషాఖానా2 అవినీతి కేసులో విచారణ జరిపిన కోర్టు, శనివారం (డిసెంబర్ 20) వీరికి చెరో 17 ఏళ్ల కఠిన కారాగార శిక్షను ఖరారు చేసింది. రావల్పిండిలోని అడియాలా జైలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులో న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ ఈ తీర్పును వెలువరించారు. ఈ తీర్పు ప్రకారం, పాకిస్తాన్ శిక్షాస్మృతిలోని సెక్షన్ 409 కింద నేరపూరిత విశ్వాస ఉల్లంఘనకు 10 ఏళ్లు, అవినీతి నిరోధక చట్టం కింద మరో ఏడేళ్ల శిక్షతో పాటు, దంపతులిద్దరికీ చెరో రూ. 10 మిలియన్ల భారీ జరిమానా విధించారు. సౌదీ అరేబియా ప్రభుత్వం నుండి 2021లో అందిన విలాసవంతమైన బహుమతులను వ్యక్తిగత లాభం కోసం దుర్వినియోగం చేశారనేది ఈ కేసులోని ప్రధాన ఆరోపణ. విదేశీ ప్రముఖులు ఇచ్చే విలువైన ఆభరణాలు, విలాసవంతమైన గడియారాలను ప్రభుత్వ నిధికి (తోషాఖానా) అప్పగించకుండా, తక్కువ విలువ చూపించి కొనుగోలు చేశారని ప్రాసిక్యూటర్లు నిరూపించారు. ఆ తర్వాత ఆ వస్తువులను బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించి, కోట్లాది రూపాయల లాభం పొందారని దర్యాప్తులో తేలింది. ప్రభుత్వ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకుని ప్రభుత్వాన్ని మోసం చేశారనే ఆరోపణలపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇమ్రాన్ ఖాన్ 2022లో అధికారం కోల్పోయినప్పటి నుండి ఎదుర్కొంటున్న సుమారు 200 పైగా కేసుల్లో ఇది అత్యంత కీలకమైనది. గతంలో తోషాఖానా 1 కేసులో పడిన 14 ఏళ్ల శిక్షకు ఇది అదనం. దీంతో ఆయనకు చట్టపరమైన ఇబ్బందులు మరింత జటిలమయ్యాయి. అయితే ఈ తీర్పులను ఇమ్రాన్ పార్టీ అయిన 'పాకిస్థాన్ తెహ్రీక్ఇఇన్సాఫ్' (పీటీఐ) తీవ్రంగా ఖండిస్తోంది. ఇది ఒక న్యాయ హత్య అని, రాబోయే ఎన్నికల నుండి ఇమ్రాన్‌ను దూరం చేయడానికి సైన్యం, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు ఆరోపిస్తున్నారు. ఈ తాజా తీర్పు పాకిస్థాన్ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. దేశం ఇప్పటికే ఆర్థిక సంక్షోభం, భద్రతా సవాళ్లతో సతమతమవుతున్న తరుణంలో, ఈ శిక్ష పీటీఐ మద్దతుదారుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. తీర్పు నేపథ్యంలో నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉండటంతో దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. తనను రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పించేందుకే ఇన్ని కేసులు పెడుతున్నారని ఇమ్రాన్ వాదిస్తుండగా, ఇది అవినీతిపై చట్టం సాధించిన విజయమని అధికారులు పేర్కొంటున్నారు. కాగా ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేయనున్నట్లు పీటీఐ నేతలు ప్రకటించారు.



# శబరిమలలో ఎయిర్‌పోర్టు పనులకు ముందడుగు

కేరళ, ఎరుమేలిలో కేంద్రం నిర్మించబోయే శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు పనులలో ముందడుగు పడింది. విమానాశ్రయ నిర్మాణానికి భూసేకరణ, పరిహార అంచనా తదితర పనులను సంబంధిత రెవెన్యూశాఖ ప్రారంభించింది. రెవిన్యూ అధికారులు స్థలసేకరణ, భవనాలు, చెట్లు తదితర పరిహారానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఏటా అయ్యప్పస్వామిని దర్శించుకోవడానికి దేశవ్యాప్తంగా భక్తులు పెద్దఎత్తున కేరళకు వస్తుంటారు. అయితే భక్తుల సౌకర్యం దృష్ట్యా స్వామివారి దర్శనానికి భక్తులకు దగ్గరగా ఉండే విధంగా ఎరుమలిలో ఎయిర్‌ఫోర్టు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. తాజాగా అధికారులు దానికి సంబంధించి స్థల సేకరణ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం చెరువల్లి ఎస్టేట్లో భూమిసేకరణలో భాగంగా చెట్లు, భవనాల విలువని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంతంలో మొత్తం 916.27 హెక్టార్లు భూమి సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. అందులో 121.876 హెక్టార్లు స్థలంలో భవనాలు, నిర్మాణాలు ఉన్నాయని గుర్తించారు. వాటి విలువ సేకరించిన అనంతరం పరిహారం నిర్ణయించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కేరళలో కేంద్రం ప్రతిపాదించిన శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 2025 జూలైలో ఆమోదం తెలిపింది. దీని అంచనా వ్యయం రూ.7,047 కోట్లు కాగా నిర్మాణం కోసం ఎరుమెలి,చెరువల్లి ఎస్టేట్‌లలో 2,570 ఎకరాల భూమి అవసరం కానుంది. ఈ మేరకు అధికారులు భూమి సేకరణ పనులు ప్రారంభించారు.



# భయంతో గదిలోనే ఉండిపోయా!

ఇండియన్ స్క్రీన్‌పై సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌తో వచ్చి అఖండ విజయాన్ని అందుకున్న సినిమా 'కొత్తలోక: చాప్టర్ 1'. కేవలం మౌత్ టాక్‌తోనే కాసుల వర్షం కురిపించిందీ సినిమా. దాదాపు ప్రపంచవ్యాప్తంగా 300కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అంతేకాదు, ఒక మలయాళ చిత్రానికి ఈ స్థాయి వసూళ్లు రావడం కూడా ఇదే ప్రథమం.

రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా అనుభవాలను నెమరువేసుకున్నది చిత్ర కథానాయిక కల్యాణి ప్రియదర్శన్. 'ఈ కథ వినగానే భయమేసింది. నేనేంటీ?.. సూపర్ ఉమెన్ ఏంటీ? నన్ను ఆ పాత్రలో జనం ఒప్పుకుంటారా? మనసు నిండా ఇవే ప్రశ్నలు. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేవు. దాంతో ఇష్టం లేకపోయినా.. భయంతోనే ఒప్పుకున్నా. ఈ భయం నాకే కాదు, మా యూనిట్‌లో ఒకరిద్దరికి తప్ప అందరికీ ఉంది. దాంతో రిలీజ్ రోజున అనుభవించిన టెన్షన్ అంతాఇంతాకాదు. తొలి రివ్యూ వచ్చేంతవరకూ గదిలో నుంచి బయటకు రాలేదు. మేం ఎంత భయపడ్డామో అంత పాజిటివ్‌గా రివ్యూలొచ్చాయి. అవి చదవగానే మా అందోళనంతా పటాపంచలైపోయింది. మధ్యాహ్నం 3గంటలకు అందరం గదిలోంచి బయటకొచ్చి సంబరాలు చేసుకున్నాం' అంటూ గుర్తుచేసుకున్నది కథానాయిక కల్యాణి ప్రియదర్శన్.



# అయిదోసారి కలవనున్నారా?

అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన నాలుగవ చిత్రం 'అఖండ 2: తాండవం' ప్రస్తుతం థియేటర్లలో ప్రదర్శింపబడుతున్న విషయం తెలిసిందే. త్వరలో మళ్లీ వీరిద్దరూ చేతులు కలుపనున్నట్టు ఫిల్మ్ నగర్ టాక్. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని గీతాఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ నిర్మిస్తారట. ఇప్పటికే గీతా ఆర్ట్స్ నుంచి బోయపాటి అడ్వాన్స్ తీసుకొని ఉన్నట్టు సమాచారం. 'సరైనోడు' తర్వాత బన్నీతో మరో సినిమా చేయాలని అరవింద్ ఆయనకు అడ్వాన్స్ ఇచ్చారట. తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు ఆ అడ్వాన్స్‌ను బాలయ్య సినిమా కోసం ఉపయోగించుకుంటున్నారట అల్లు అరవింద్. 2027లో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉన్నట్టు ఫిల్మ్ వర్గాల వినికిడి. ఇదిలావుంటే.. గీతా ఆర్ట్స్‌లో బోయపాటి చేసే ఈ సినిమా సింగిల్ హీరో మూవీ కాదని, అదో మల్టీస్టారర్ అని, బాలకృష్ణ, బన్నీ ఇద్దరూ కలిసి ఈ సినిమాలో నటిస్తారనే టాక్ కూడా బయట వినిపిస్తున్నది. నిజం తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# నాలుగో ఇడియట్ కోసం..

స్నేహం గొప్పతనాన్ని ఆవిష్కరిస్తూ, మన విద్యా వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూ సందేశాత్మకంగా రూపొందిన 'త్రీ ఇడియట్స్' చిత్రం తిరుగులేని ఆదరణ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అమీర్‌ఖాన్, ఆర్.మాధవన్, శర్మాన్ జోషి, కరీనా కపూర్ ప్రధాన పాత్రల్లో రాజ్‌కుమార్ హీరానీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 2009లో విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. తాజాగా ఈ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికి '4 ఇడియట్స్' అనే టైటిల్‌ను ఖరారు చేయబోతున్నారని సమాచారం.

అమీర్‌ఖాన్, ఆర్.మాధవన్, శర్మాన్‌జోషి సీక్వెల్‌లో కొనసాగుతారని, ఈ త్రయానికి మరో అగ్ర హీరో జత కలుస్తారని బాలీవుడ్ టాక్. ప్రస్తుతం ఆ నాలుగో 'ఇడియట్' అన్వేషణలో చిత్రబృందం ఉందని తెలిసింది. ఈ ఫ్రాంచైజీని లార్జర్ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. తొలిభాగంలో విద్యా వ్యవస్థ గురించి చర్చించగా, ఈ సీక్వెల్‌లో మరో సామాజికాంశాన్ని ప్రధాన కథా వస్తువుగా తీసుకోబోతున్నారని సమాచారం. వచ్చే ఏడాది ప్రథమార్ధంలో ఈ సీక్వెల్ సెట్స్‌పైకి వెళ్లనుందని వార్తలొస్తున్నాయి.



# ధర్మేంద్ర చివరి చిత్రం..
## ఇక్కీస్ ట్రైలర్ విడుదల




బాలీవుడ్ లెజెండ్ ధర్మేంద్ర ఆఖరి చిత్రం 'ఇక్కీస్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. చిన్న వయసులోనే దేశ అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్రను అందుకున్న వీరుడు, సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'ఇక్కీస్'. ఈ బయోపిక్‌లో అరుణ్ ఖేతర్‌పాల్ పాత్రలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నంద నటిస్తుండగా.. దివంగత నటుడు ధర్మేంద్ర, పాతల్ లోక్ నటుడు జైదీప్ అహ్లావత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అంధాధున్' ఫేం దర్శకుడు శ్రీరామ్ రాఘవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం మొదట డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అవతార్, ధురంధర్ చిత్రాల వలన వాయిదా పడింది. అయితే ఇప్పుడు ఇదే సినిమాను జనవరి 01 న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే 1971లో జరిగిన ఇండోపాక్ యుద్ధం నాటి వాస్తవ సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించనుంది. కేవలం 21 ఏళ్ల వయసులోనే అద్భుతమైన ధైర్యసాహసాలు ప్రదర్శించి దేశం కోసం వీర మరణం పొందిన అరుణ్ ఖేతర్‌పాల్ త్యాగాన్ని ఈ సినిమా గుర్తు చేస్తుంది. ఆ వీరత్వం, పోరాట పటిమ కారణంగానే ఆయనకు మరణానంతరం పరమవీర చక్ర పురస్కారం లభించింది. ఈ చిత్రంలో ధర్మేంద్ర.. అరుణ్ ఖేతర్‌పాల్ తండ్రి అయిన బ్రిగేడియర్ ఎం.ఎల్. ఖేతర్‌పాల్ పాత్రలో నటించారు. దేశం కోసం కొడుకు ప్రాణాలర్పించినా, ఒక సైనికుడిగా గర్వపడే తండ్రి పాత్రలో ధర్మేంద్ర నటన హైలైట్‌గా నిలవనుంది. ట్రైలర్‌లో ఆయన డైలాగ్ డెలివరీ మరియు భావోద్వేగాలు కంటతడి పెట్టిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం..




హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. డిసెంబర్ 19 నుంచి 21 వరకు వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ (TSFDC), తెలంగాణ ప్రభుత్వ సంస్కృతి, యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల అంతర్జాతీయ ఉత్సవం నిర్వహించబడుతోంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హజరయ్యారు. గౌరవ అతిథిగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ వేడుక హైదరాబాద్‌కు మాత్రమే కాకుండా తెలంగాణతో పాటు భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. యూరప్, అమెరికా వంటి దేశాలతో పాటు ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 700కు పైగా లఘు చిత్రాలు ఈ ఫెస్టివల్‌కు వచ్చాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ ఐమాక్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి TSFDC చైర్మన్ దిల్ రాజు అధ్యక్షత వహించారు. I&PR స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ప్రముఖ చిత్రనిర్మాతలు, విమర్శకులు, స్క్రీన్ రైటర్లు జూడీ గ్లాడ్‌స్టోన్, మైథిలి రావు, నగేష్ కుకునూర్, లిమా దాస్ కూడా హాజరయ్యారు. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ నటించిన జహాన్ అనే లఘుచిత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డ్ రేసులో ఉంది. ఈ మూవీ ఇటీవల ముంబైలో జరిగిన లేక్‌సిటీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా టైగర్ ష్రాఫ్ ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నాడు.

# బిర్యానీగా స్టార్ కమెడియన్..




నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సినిమా 'ద ప్యారడైజ్'. వచ్చే ఏడాది మార్చి 26న థియేటర్లలో రిలీజ్ చేయడమే టార్గెట్‌గా షూటింగ్ చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పుట్టినరోజు సందర్భంగా చిన్నపాటి మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇప్పుడు సడన్‌గా మూవీలో మరో పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ రిలీజ్ చేసి చిన్నపాటి షాకిచ్చారు. 'ద ప్యారడైజ్' మూవీలో నానితో పాటు మోహన్ బాబు నటిస్తున్నారు. హిందీ నటుడు రాఘవ్ జూయెల్ కీలక పాత్ర చేస్తున్నాడు. ఇది తప్పితే మిగతా నటీనటుల గురించి పెద్దగా తెలీదు. ఇప్పుడు ఈ మూవీలో తెలుగు కమెడియన్ సంపూర్ణేశ్ బాబు కూడా ఉన్నట్లు బయటపెట్టారు. బిర్యానీ అనే పాత్రలో కనిపించబోతున్నట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. సంపూ ఇప్పటివరకు కామెడీ సినిమాల్లో హీరోగా, సహాయ నటుడిగా చేశాడు. మధ్యలో ఓసారి బిగ్‌బాస్ షోలో పాల్గొన్నాడు. గత కొన్నాళ్ల నుంచి అయితే కొత్త మూవీస్ ఏం చేస్తున్నట్లు లేదు. అలాంటిది ఇప్పుడు 'ప్యారడైజ్'లో మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నాడని క్లారిటీ వచ్చేసింది. పోస్టర్‌లో రక్తంతో తడిసిన చేయి, భుజంపై గొడ్డలి చూస్తుంటే అసలు ఇది సంపూర్ణేశ్ బాబుయేనా అని సందేహం రాకమానదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com